నవతెలంగాణ 1

మనసున్న తెలుగు దినపత్రిక

వరంగల్-ములుగు

గురువారం జులై 25, 2024 www.navatelangana.com

పార్థివదేహంతో వైద్య విద్యార్థులకు ప్రయోజనం

అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కోన్‌రెడ్డి మల్లారెడ్డి

నవతెలంగాణ-కాశిబుగ్గ

పార్థివదేహంతో వైద్య విద్యార్థులకు, వైద్య పరిశోధనలకు ఎంతో ఉపయోగకరమని తెలంగాణ నేత్ర అవయవ శరీరదాతల అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోన్ రెడ్డి మల్లారెడ్డి అన్నారు. బుధవారం నగరంలోని సహదయ వద్ధాశ్రమంలో మరణించిన చిలుకమ్మ (76)మతదేహాన్ని అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకతీయ మెడికల్ కాలేజీకి అప్పగించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ వ్యక్తి మరణానంతరం పార్థివాదేహాన్ని కాల్చడం పూల్చడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. సమాజ హితం కోరి పార్థివ దేహాన్ని విద్యార్థుల పరిశోధన నిమిత్తం మెడికల్ కాలేజీకి అప్పగించాలన్నారు. కార్యక్రమంలో సహదయ వద్ధాశ్రమ నిర్వాహకులు యాకూబి, చోటు భాయ్ కాకతీయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్ కుమార్ అనాటమీ ప్రతినిధులు డాక్టర్ పద్మజ డాక్టర్ శశికాంత ప్రొఫెసర్ ప్రేమ్ కుమార్, యాదగిరి, ప్రణవ్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ రావు, రాజమౌళి ఉపాధ్యక్షుడు రాజు, తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వర్తించాలి

ఎంపీఓ అంబటి సునీల్

నవతెలంగాణ-ఖానాపురం

ఎడతెరపి లేకుండా వర్షాలు పడుతున్న నేపథ్యంలో గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వర్తించాలని మండల పంచాయతీ అధికారి అంబటి సునీల్ అన్నారు. ఈ సందర్భంగా వారు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సాధారణ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో పరిశుభ్రమైన మంచినీటి సరఫరా చేయాలని అన్నారు. గేటు వాల్వు, పైప్ లైన్ లీకేజీలను అరికట్టి ప్రజలకు శుద్ధమైన నీటిని అందించాలని కోరారు.



ఎంపీఓను సన్మానించిన మల్టీపర్పస్ వర్కర్లు

నూతనంగా మండల పంచాయతీ అధికారిగా విధులలో చేరిన అంబటి సునీల్‌ను మండలంలోని గ్రామపంచాయతీలో పని చేస్తున్న మల్టీపర్పస్ సిబ్బంది శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మల్టీపర్పస్ సిబ్బంది ఎదుర్కొనే సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు యుగేందర్, సురేష్, వరుణ్ కుమార్, రాంబాబు, యుగేందర్,బోడా బాలు, హుస్సేన్, రజిత, అనిత, సట్ల సుప్రజ,దివ్య, పులి ప్రవంతి, శ్యామల పాల్గొన్నారు.

ఎన్‌సీసీకి నెక్కొండ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఎన్‌సీసీ క్యాడెట్ల ఎంపిక బుధవారం జరిగింది. ఇందులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెక్కొండ ఎన్‌సిసిలో ప్రవేశానికి 2024 విద్యార్థిని విద్యార్థులకు పదో బెటాలియన్ ఆధ్వర్యంలో శారీరక, రాత పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రంగారావు మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి ఎన్‌సీసీకి దోహదపడుతుందన్నారు. ఈ ప్రోగ్రాంను పాఠశాల ఎన్‌సీసీ ఆఫీసర్ బి వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో 9వ తరగతి విద్యార్థులు 40మంది పాల్గొనగా ఎనిమిది మంది బాలికలు, 18మంది బాలురను హవల్దార్ విజయ్,రఫిక్ ఎంపిక చేశారు.



వ్యవసాయ కూలీలకు చట్టాలపై అవగాహన

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్

నవతెలంగాణ-ములుగు

వ్యవసాయ కూలీలకు చట్టాలపై చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ బుధవారం బండారుపల్లి గ్రామంలో అవగాహన కల్పించారు. ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో బండారుపల్లి శివారులో వ్యవసాయ కూలీలతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ ఉచిత న్యాయం, సాగు చట్టాలు, వివిధ హక్కులకు సంబంధించిన చట్టాల గురించి కూలీలకు అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాచర్ల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సర్వాయి పాపన్న జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ జయంతి రోజును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని బోజెరువు గ్రామంలో ఇటీవల తాటి చెట్టుపై నుంచి పడి చనిపోయిన దీకొండ నాగేశ్వర్ రావుగౌడ్ సతీమణి శోభకు బీసీ కార్పొరేషన్ నుంచి మంజూరైనా 25వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రమేష్‌గౌడ్ మాట్లాడుతూ జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పేరును ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జన్మ స్థలం ఖిలాషాపురంలోని పాపన్న కోటను సంరక్షించాలన్నారు. గీత కార్మికులకు మొపెడెలు పంపిణీ చేయాలని, రాష్ట్రం లోని గీత కార్మికులందరికి ఉచితంగా కాటమయ్య రక్షణ కవచాలు సరఫరా చేయాలని రమేష్‌గౌడ్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ భాస్కర్, మోకు దెబ్బ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందంగౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్‌గౌడ్, రాష్ట్ర నాయకులు మచ్చిక రాజుగౌడ్, చెన్నారావుపేట, నర్సంపేట మండలాల అధ్యక్షులు గోడిశాల మల్లయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గిరిజన హాస్టల్ సమస్యలపై స్పందించిన కలెక్టర్

ఫలించిన ఎస్‌ఎఫ్‌ఐ పోరాట ఫలితం

ఎస్‌ఎఫ్‌ఐ మండల కార్యదర్శి ఎద్దు రాహుల్

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని స్థానిక గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి సందర్శించి విద్యార్థులతో మాట్లాడి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ పర్వతగిరి మండల కార్యదర్శి ఎద్దు రాహుల్ మాట్లాడుతూ వారం రోజుల కిందట ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలను తెలుసుకొని జిల్లా కలెక్టర్‌కు జిరాక్స్ ప్రతులతో సహా వివరించారు. దీనికి కలెక్టర్ స్పందించి ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులను సమస్య అడిగి తెలుసుకున్నారు. వెంటనే విద్యార్థులను మరో భవనంలోకి మార్చాలని అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో ఎస్‌ఎఫ్‌ఐ పర్వతగిరి మండల కమిటీ తరపున కలెక్టర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



విద్యారంగాన్ని తుంగలో తొక్కుతున్న కేంద్ర ప్రభుత్వం

కేంద్ర ప్రభుత్వం నైపుణ్యం పేరుతో విద్యారంగాన్ని పూర్తిగా తుంగలో తొక్కుతుందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) పర్వతగిరి మండల కమిటీ కార్యదర్శి ఎద్దు రాహుల్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయాన్ని చేస్తుందని బడ్జెట్ కేటాయింపులు విద్యార్థి లోకానికి తీవ్ర నిరాశ మిగిల్చాయనీ, యువతకు ఉపాధి పేరుతో కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ అవసరాలను తీర్చే వనరులను తయారు చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తోందన్నారు. బడ్జెట్ పూర్తిగా విద్యార్థులు, యువత భవిష్యత్తును కార్పోరేట్లకు తాకట్టు పెట్టేలా ఉందన్నారు.

ఈ నెల 26న దనసరి సూర్య జన్మదిన వేడుకలు

జిల్లా యువజన కాంగ్రెస్ నేతలు వెల్లడి

నవతెలంగాణ-ములుగు

ఈ నెల జులై 26న రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సూర్య పుట్టిన రోజు సందర్భంగా ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రెడ్‌క్రాస్ వారి సౌజన్యంతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ములుగులో తలా సేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన కాంగ్రెస్ నేతలు ఆకుతోట అన్వేష్, నేపాల్ రావు, కుక్కల నాగరాజు మధు తెలిపారు. బుధవారం వారు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో 18ఏండ్ల నుంచి 60ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చునని తెలిపారు.



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు బీజేపీ సర్కార్ తీవ్ర అన్యాయం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి

బడ్జెట్ పత్రులు, నరేంద్రమోడీ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-నయీంనగర్

పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం అంబేద్కర్ సెంటర్లో బడ్జెట్ కాపీలను సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ హనుమకొండ జిల్లాలో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, సైనిక స్కూల్, మామునూరు విమానాశ్రయం ఇవ్వకుండా బీజేపీ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. నిరుద్యోగం ఆహార ద్రవ్యోల్బణం రేటు పెరగడంతో సామాన్యులు ఇబ్బందులు పడుతుంటే ఈ బడ్జెట్ వల్ల లబ్ధి పొందేది కేవలం బడా వ్యాపార వర్గాలని ఆరోపించారు. బడా కార్పొరేట్ శక్తుల ఆస్తిపై వారి వారసత్వ సంపద బదలాయింపు పై పన్నులు వేసి ఆదాయాన్ని రాబట్టాల్సింది పోయి ఉన్నత మధ్య తరగతి ప్రజలపై పన్నుల భారం వేసిందని తీవ్రంగా విమర్శించారు. బీజేపీ నుంచి గెలిచిన ఎనిమిది మంది ఎంపీలు విభజన హామీలైన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ లాంటివి రాబట్టడం కోసం నోరు విప్పాలని లేకపోతే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు దొగ్గల తిరుపతి, జిల్లా నాయకులు వాంకుడోత్ వీరన్న ,మంద సంపత్, ధరావత్ భాను నాయక్, కారు ఉపేందర్ ,లింగమూర్తి, రాజు, ఎన్టీఆర్‌లాల్, రమ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణాకు మొండి చేయి చూపి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరోసారి తెలంగాణ పట్ల తన వివక్షతను, విద్వేషాన్ని ప్రదర్శించారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. బుధవారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు మొండి చేయి చూపడంపై సీపీఐ ఆద్వర్యంలో హనుమకొండ కాళోజీ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఎన్.అశోక్ స్టాలిన్, నాయకులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, సంతోష్, కొట్టెపాక రవి, జక్కు రాజుగౌడ్, నిమ్మల మనోహర్, శంకర్ నాయక్, పాల్గొన్నారు.



కాశిబుగ్గ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించకపోవడం దారుణమని రాష్ట్రానికి బీజేపీ కేంద్ర మంత్రులు, ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి కొమురారెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపడానికి నిరసిస్తూ బుధవారం గ్రేటర్ వరంగల్ 15,16వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు గీసుగొండ మండలం కోనయమాకుల నర్సంపేట వరంగల్ రహదారి వద్ద రాస్తారోకో నిర్వహించి ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎలగొండ ప్రవీణ్, జిల్లా అధికార ప్రతినిధి రావుల శ్రీనివాస రెడ్డి, నియోజకవర్గ ప్రతినిధి చాడ కొమురరెడ్డి, మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దామెర : దామెర మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు మన్యం ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌కు నిరసనగా ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుడిపాటి శ్రీధర్‌రెడ్డి, సదిరం పోశయ్య, దుబాసి రాజేందర్, దుర్శెట్టి బిక్షపతి, పుచ్చకాయల లింగారెడ్డి, కూనమర్ల రవీందర్, నల్ల సుధాకర్ పాల్గొన్నారు.

పరకాల : తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తూ కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి సముచిత నిధులు కేటాయించకపోవడం హేయమైన చర్య అని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్థానిక బస్టాండ్ కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో నిర్వహించి ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణచంద్రమౌళి ,బొచ్చు భాస్కర్, అనంతరావు, మడికొండ శీను, వేణు, రాజిరెడ్డి, గోనాద్, రామ్మూర్తి,అలీ, రంజాన్, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



చెన్నారావుపేట : కేంద్ర బడ్జెట్‌లో ఆహార హామీ పనులకు మొండి చేయి చూపిందని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు శారదా విమర్శించారు. కేంద్రం తీరును నిరసిస్తూ గురు, శుక్ర వారంలో జిల్లా, మండల కేంద్రంలో నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు నిత్యవసరాల ధరల పెరుగుదల నియంత్రించడానికి చర్యలు తీసుకోకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు.

పర్వతగిరి : తెలంగాణలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపించినందుకు రాష్ట్రానికి ప్రత్యేక బడ్జెట్‌లో మొండి చేయి చూపెట్టారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సమావేశంలో టౌన్ అధ్యక్షులు కుసం రాంచందర్, మండల ఎస్టీ సెల్ నాయకులు భాస్కర్, జిల్లా మహిళా నాయకురాలు బొట్ల మహేంద్ర, జిల్లా కో ఆప్షన్ నెంబర్ ఎండీ సర్వం పాల్గొన్నారు.

ఆత్మకూరు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు గత పది సంవత్సరాల నుండి మొండి చేయి చూపుతున్నారని ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. బుధవారం రోజున కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మరోసారి మొండిచేయి చూపి అన్యాయం చేశారని, దీన్ని నిరసిస్తూ ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మకూరు బస్టాండ్ సమీపంలో జాతీయ రహదారిపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ బీరం సుధాకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజు, మాజీ సర్పంచ్లు పరతగిరి రాజు, సామెల్, కంచ రవికుమార్, మాజీ ఎంపీటీసీ పరికరాల వాసు, పీఏసీఎస్ డైరెక్టర్ రేవూరి జైపాల్‌రెడ్డి, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ సత్య శారదాదేవి

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఆయా శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి సూచించారు. పర్వతగిరి మండలంలోని చింతనెక్కొండ పెద్ద చెరువు కట్టపై రోడ్డు ఇటీవల వర్షానికి కుంగి పోవడంతో అక్కడి నిర్వహిస్తున్న మరమ్మత్తు పనులను కలెక్టర్ బుధవారం పరిశీలించి పనులు వేగవంతంగా చేయాలని సూచనలు ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ లేడీస్ హాస్టల్‌ను, ఎస్టీ బాయ్స్ హాస్టల్‌ను సందర్శించి పరిశీలించారు. అనంతరం రైతు వేదికలో రైతు రుణమాఫీపై వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి పలు సమస్యలపై ఆరాతీశారు. రైతు రుణమాఫీ కాని రైతుల వివరాలు ఒక ఫార్మెట్‌లో పొందుపరిచి బ్యాంకర్లతో మాట్లాడాలని సూచించారు. అక్కడే ఉన్న పలువురు రైతులను రుణమాఫీ అయిందా అని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం లక్ష వరకు మాత్రమే మాఫీ అవుతుందని ఎక్కువ అమౌంట్ ఉంటే విడతల వారీగా రూ.రెండు లక్షల వరకు తప్పకుండా రుణమాఫీ అవుతుందని చెప్పారు. సోషల్ వెల్ఫేర్ లేడీస్ హాస్టల్‌లో భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. కాగా హాస్టల్‌లో గ్రీజర్ కావాలని చన్నీళ్లతో ఇబ్బందిగా ఉందని విద్యార్థులు కలెక్టర్ దష్టికి తీసుకెళ్లారు. సోలార్ నెలరోజుల నుంచి పని చేయడం లేదని విద్యార్థులు తెలిపారు. దీంతో కలెక్టర్ హాస్టల్ ఆవరణలో ఉన్న పిచ్చి చెట్లను తొలగించాలని, బండరాళ్లను సైతం ఆవరణలో లేకుండా చేయాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. అనంతరం ఎస్టీ బాయ్స్ హాస్టల్ బిల్డింగ్ శిథిలావస్థలో ఉందని డీటీడీవో సౌజన్య, వార్డెన్ సుధాకర్ కలెక్టర్‌కు రెప్రజెంటేషన్ ఇవ్వడంతో హాస్టల్‌లోని విద్యార్థులను స్థానిక హైస్కూల్ బిల్డింగ్‌లోని ఫస్ట్ ఫ్లోర్‌కు షిఫ్ట్ చేసేలా చర్యలు తీసుకోవాలని డీఈవోకు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్, ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో సుశీల కుమార్, పంచాయతీ కార్యదర్శులు రఘు,సరిత,సోషల్ వెల్ఫేర్ స్కూల్ ప్రిన్సిపాల్ అపర్ణ, ఐబీ ఏఈ ప్రశాంత్, షబ్బీర్ పాల్గొన్నారు.



బాలల పరిరక్షణ కమిటీలను బలోపేతం చేయాలి

జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఓంకార్

నవతెలంగాణ-గోవిందరావుపేట

బాలలు వీధుల్లో కాకుండా ఎప్పుడూ బడిలోనే ఉండాలని, దీనికి బాలల పరిరక్షణ కమిటీలను బలోపేతం చేయాలని ములుగు జిల్లా బాలల పరిరక్షణ అధికారి జే ఓంకార్ అన్నారు. బుధవారం మండలంలోని రంగాపూర్ గ్రామంలో గ్రామ స్పెషల్ అధికారి సోమిరెడ్డి అధ్యక్షతన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓంకార్ హాజరై మాట్లాడారు. మనం బాగుండాలంటే మన చుట్టూ ఉన్న సమాజం కూడా బాగుండాలనీ, గ్రామ బాలల పరిరక్షణ కమిటీలను బలోపేతం చేయాలన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం ములుగు ఆధ్వర్యంలో, ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా గ్రామస్తులందరికీ బడి బయట పిల్లలకు సంబంధించిన విషయాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బడి బయట పిల్లలు ఉన్న విషయం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1098కి ఫోన్ చేసి వివరాలు తెలియ జేయాలన్నారు.నిస్సహాయ స్థితిలో ఉన్న పిల్లలు ఎవరైనా కనిపిస్తే వెంటనే 1098 నెంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమానికి డీసీపీయు విభాగం బండారి జ్యోతి, చైల్డ్ హెల్ప్‌లైన్ కౌన్సిలర్ రజిని, సూపర్వైజర్ విక్రమ్, పోలీసు సిబ్బంది మమత, రాకేష్, శ్రీనివాస్,పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసులు చట్ట పరిధిలో వ్యవహరించకపోతే భవిష్యత్ కార్యచరణ

న్యాయవాదిపై నల్లబెల్లి ఎస్సై అనుచిత పవర్తనపై నిరసన

నవతెలంగాణ-నర్సంపేట

పోలీసులు చట్ట పరిధిలో తమ విధులను నిర్వర్తించకపోతే బార్ అసోసియేషన్ భవిష్యత్ కార్యచరణను ప్రకటించాల్సి వస్తుందని సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్ డిమాండ్ అన్నారు. నల్లబెల్లి ఎస్ఐ న్యాయవాది బొట్ల పవన్ పట్ల అనుచితంగా ప్రవర్తించాడని బుధవారం కోర్టు ఆవరణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ పోలీసుస్టేషన్‌కు వెళ్లిన న్యాయవాది బొట్ల పవన్ పట్ల ఎస్ఐ అనుచితంగా ప్రవర్తించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎస్ఐ వెంటనే క్షమాపన చెప్పాలని డిమాండ్ చేశారు. నర్సంపేట డివిజన్‌లో అన్ని వ్యవస్థలు కుప్పకూలిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా పోలీసు, రెవిన్యూ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు చట్టాలని విస్మరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల ఆస్తుల సంబంధించి విషయాలలో కలుగజేసుకొంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ప్రజల ఆస్తుల స్వాధీన పర్చుకోవడంలో పోలీసులు ప్రలోభాలకు లొంగి చట్ట పరిధిని దాడుతున్నారని ఆరోపించారు. పోలీసులు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని, దాడులు, దౌర్జన్యాలకు పాల్పడుతూ దుర్మార్గంగా ప్రవరిస్తున్నారని మండిపడ్డారు.

రాష్ట్రంలో కిందటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు కూల్చేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నుకొన్నారని, అయినా ఏమాత్రం పాలనలో తేడా లేకుండా పోయిందన్నారు. ఆర్టికల్ 21,14,19లో పౌరుడికి కల్పించిన హక్కులను, భావాస్వేచ్ఛను హరిస్తున్నారన్నారని ఆక్షేపించారు. ఎవరు అధికారంలో ఉంటే వారికే కొమ్ముకాస్తూ ప్రజల హక్కులను హరిస్తున్నారని దుయ్యపట్టారు. ఇప్పటికైనా పోలీసులు చట్ట పరిధిలో వ్యవహరించకపోతే బార్ అసోసియేషన్ భవిష్యత్ కార్యచరణ ప్రకటించాల్సి వస్తుందని స్పష్టం చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టపాక రవి మాట్లాడుతూ న్యాయవాది బొట్ల పవన్ పట్ల నల్లబెల్లి ఎస్ఐ అనుచితంగా వ్యవహరించడం పట్ల తీవ్ర ఖండిస్తున్నట్లు తెలిపారు. వెంటనే బేషరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవారది తండా సారంగ పాణి, కొమ్ము రమేష్ యాదవ్, కొడిదెల సంజయ్ కుమార్, తొగరు నర్సింహారెడ్డి, మోటూరి రవి, పలకల సునిత, బొట్ల పవన్, పండుగ శ్రీనివాస్, కందికట్ల వీరేష్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన ఎలికట్టే నర్సయ్య ఇల్లు ప్రమాదవశాత్తు సోమవారం దగ్ధమైంది. ఈ ఘటనలో ఇంట్లో నిత్యవసర వస్తువులతో పాటు డబ్బులు, పత్తి, బియ్యం, బట్టలు పూర్తిగా కాలిపోయాయి.బుధవారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబ్బిడి రాజిరెడ్డి ఆధ్వర్యంలో దమ్మన్నపేట కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బాధిత కుటుంబానికి క్వింటాల్25కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు, దుప్పట్లు, బట్టలతో పాటు 5వేల రూపాయలు నగదును అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు హదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలి

ములుగు మండల అధ్యక్షుడు ఎండీ చాంద్‌పాషా

నవతెలంగాణ-ములుగు

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మరోసారి మొండి చేయి చూపారని కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షులు ఎండీ చాంద్‌పాషా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి, ములుగు జిల్లాకు మొండి చేయి చూపారని, మోడీ దేశంలోని అన్ని రాష్ట్రాలకు ప్రధాన మంత్రి ఆ లేక కొన్ని రాష్ట్రాలకేనా అని ఆయన ప్రశ్నించారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎప్పుడో అమలు చేసిన గిరిజన యూనివర్శిటీ ఇప్పటికీ పనులు ప్రారంభించకపోవడం సిగ్గు చేటని తీవ్రంగా విమర్శించారు. వెంటనే తెలంగాణాకు చెందిన ఎంపీలు రాజీనామా చేయాలని, లేకుంటే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి, ములుగు మాజీ ఎంపీటీసీ మావురాపు తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె జైపాల్‌రెడ్డి, జిల్లా మత్స్య శాఖ అధ్యక్షుడు కంబాల రవి, ములుగు పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.



మరోసారి రైతులను మోసం చేసిన కేంద్రం

కేంద్ర ప్రభుత్వం మరోసారి రైతులను మోసం చేసిందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ గఫూర్‌పాషా ఆరోపించారు. జిల్లా కేంద్రంలో స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం సంఘం జిల్లా అధ్యక్షులు చిట్టెం ఆదినారాయణ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గఫూర్ పాషా మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ రైతులను, వ్యవసాయరంగాన్ని పూర్తిగా మోసం చేసేలా ఉందని, వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకున్నదని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు కట్టెం సత్యం, తోట నాగేశ్వరరావు, భూక్య రూప్సింగ్, గొల్లపల్లి యాకయ్య, మన్నూర్తి అశోక్, నుటేంకి రఘు, దబ్బ కట్ల శోభన్, మీరాల రాజేందర్, కడారి రాజన్న, సాంబం, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ ప్రతి ఉద్యోగికి సహజం

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

నవతెలంగాణ-ములుగు

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం అని జిల్లా విద్యాశాఖ అధికారి పానిని అన్నారు. జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ప్రభుత్వ స్కూల్ అసిస్టెంట్ బానోత్ దేవ్‌సింగ్ పదవి విరమణ కార్యక్రమానికి డిఈఓ పాణినీ ముఖ్యఅతిథిగా హాజరై దేవ్‌సింగ్-వసంత దంపతులను శాలువాతో సన్మానించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ 1989లో ములుగు మండలంలోని చిన్న గుంటూరుపల్లిలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా తన ఉపాధ్యాయ వత్తిని ప్రారంభించిన దేవ్‌సింగ్ 2006లో సోషల్ స్కూల్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారని అన్నారు. ప్రస్తుతం ములుగు జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, డాక్టర్ పోరిక రవీందర్, డాక్టర్ బాలోజీ, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ మోహన్ లాల్, డాక్టర్ వినయ్ భాస్కర్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు యాకూబ్‌రెడ్డి , టీఎస్ ఎస్టీయు జిల్లా అధ్యక్షులు శిర్ప సతీష్ కుమార్, జనగాం బాబురావు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై గుంతలు పూడ్చివేత



నవతెలంగాణ-శాయంపేట

పరకాల హనుమకొండ నేషనల్ హైవే ప్రధాన రహదారిలోని మాందారిపేట మూలమలుపుల గుట్టవద్ద రోడ్డుపై ఏర్పడిన గుంతలను పర్కాల రూరల్ సీఐ పీ. రంజిత్‌రావు సాయిదత్త క్రషర్ సహకారంతో మిక్స్‌కంకర మట్టితో పూడ్చివేయించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు గుంతల్లో నీరు నిలిచిఉండడంతో వాహనదారులు గుంతలను గమనించకుండా వెళ్లడంతో తరచు ప్రమాదాల బారినపడుతున్నారు. దీనిపై స్పందించిన సిఐ బుధవారం క్రషర్ మెటీరియల్‌తో గుంతలను పూడ్చి వేశారు. గుంతలను పూడ్చి వేయించిన సీఐకి వాహనదారులు కృతజ్ఞతలు తెలిపారు.

పెద్దమ్మతల్లి నగల చోరీ



నవతెలంగాణ-ధర్మసాగర్

పెద్దపెండ్యాల గ్రామంలోని పెద్దమ్మ తల్లి నగలు చోరికి గురైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానిక సీఐ మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామ పెద్దమ్మతల్లి ఉత్సవ కమిటీ అధ్యక్షుడైన పిట్టల అశోక్ తన రోజువారిలో భాగంగా మంగళవారం గుడిని శుభ్రం చేసి పూజలు చేసిన అనంతరం రాత్రి 8:30 గంటలకు తాళం వేసి ఇంటికి వెళ్లిరని తెలిపారు. మరుసటి రోజు పిట్టల వెంకటేశ్వర్లు బుధవారం అశోక్ వద్ద నుండి గుడి తాళం చెవి తీసుకొని ఉదయం 6 గంటలకు గుడి వద్దకు వెళ్లేసరికి గుడి ఇనుప గేటుకి వేసిన తాళం పగలగొట్టి ఉండడంతో వెంటనే పిట్టల అశోక్‌కు సమాచారం అందించాడు. వెంటనే అశోక్ గుడి వద్దకు వెళ్లి చూసేసరికి గుడిలోని అమ్మవారి మెడలోని రూ.67,400లు విలువైన బంగారపు రెండు పుస్తెలు, ముక్కుపుడక, నాలుగు వెండి మట్టెలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించారని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి : ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-శాయంపేట

కేంద్రంలో బిజెపి పార్టీ అధికారం చేపట్టిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని హామీఇచ్చి అధికారం చేపట్టినా కూడా ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి ఊసెత్తడం లేదని, వెంటనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేణికుంట్ల కొము రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ దైనంపల్లి రాజేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆగస్టు 9న జరిగే మాదిగల మహాధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మసికె సదయ్య, చిలకల గోపి, క్రాంతి, సుమన్, అరుణ్, రమేష్, అశోక్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి

నవతెలంగాణ-శాయంపేట

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపించిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి విమర్శించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం బుచ్చిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రస్తావన లేకపోవడం, విభజన హామీలకు నిధులు కేటాయించకపోవడం అత్యంత దురదృష్టకరమన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలను సమానంగా చూడాల్సిన కేంద్ర ప్రభుత్వం కేవలం ఎన్డీయే కూటమి పార్టీల ప్రభుత్వాలను సంతప్తి పరిచే విధంగా బడ్జెట్ ప్రవేశ పెట్టారని విమర్శించారు. ఈ సమావేశంలో మాజీ జడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు వైనాల కుమారస్వామి, చిందం రవి,రఘుపతిరెడ్డి, ఎండి.హైదర్, దుబాసి కృష్ణమూర్తి, ప్రపంచరెడ్డి, కొమ్ముల భాస్కర్, మామిడిపల్లి సాంబ య్య, సతీష్, కట్టయ్య, చిరంజీవి, దిలీప్, కుమార్ పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించండి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



రాష్ట్రంలో విద్యారంగా సమస్యలు పరిష్కరించాలని అడిగితే విద్యార్థి సంఘ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేశారని ఈ అక్రమ అరెస్టులను ప్రతి ఒక్కరు ఖండించాలని పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహారావు కోరారు. బుధవారం హనుమకొండ కేయూలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రం లో గత ప్రభుత్వం లాగానే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా విద్య రంగం పట్ల సరైన ప్రణాళిక లేకపోవటం వల్లనే ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని, యూనివర్సిటీలలో విసీలను నియమించలేదని ఇప్పటివరకు పూర్తి స్థాయిలో పాఠశాలలకు పాఠ్యపుస్తకలు కూడా అందలేదన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30శా నిధులు కేటా యించాలని, మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టల్ విద్యార్థుల మెస్, కాస్మోటిక్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని అడిగితే పోలీసులతో అక్రమంగా అరెస్టు చేయించడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు చేసిన పిడిఎస్‌యు విద్యార్థి సంఘ నాయకుల అక్రమ అరెస్టులను విద్యార్థులు, మేధావులు, ప్రజలు, ప్రజాస్వామికవాదులు , వివిధ రాజకీయ పక్షాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని కోరారు.

వేలేరులో ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నవతెలంగాణ-వేలేరు



మండల కేంద్రం వేలేరులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఎస్.వసంత రాణి, బి.లీలారాణిలను హెచ్ఎం లీలాబాయి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్ఎం లీలాబాయి, ఉపాధ్యాయబృందం ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. అనంతరం ఉపాధ్యాయురాలు లీలారాణి తన సొంత ఖర్చుతో పాఠశాలలోని 83 మంది విద్యార్థులకు ఉచితంగా కావలసిన నోటు పుస్తకాలు కంపాక్స్ బాక్స్, పెన్నులు పెన్సిళ్లతో కూడిన స్టేషనరీ ని ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో వసంతరాణి, లీలారాణి చేసిన సేవలు మరువలేనివని సిఆర్‌పి మొగిలి చర్ల శ్రీనివాస్ కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాజకుమార్ ఉపాధ్యాయులు పి.మాధవి, సుజాత, ఎ.మాధవి పాల్గొన్నారు.

వాహన కొనుగోలుకు చేయూత ఇవ్వండి

హనుమకొండ : సేకరించి ఆహారాన్ని నిరాశ్రయులకు అందించడానికి వాహన కొనుగోలుకు దాతలు సహకరించాలని అడ్వాన్స్‌డ్ లైఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నార్లపురం రాజు విజ్ఞప్తి చేశారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడేళ్లుగా వరంగల్ పరిసర ప్రాంతాల్లోని ఫంక్షన్స్‌లో మిగిలిన పోయిన ఆహారాన్ని సేకరించి అనాథ, వృద్ధాశ్రమాల్లో, ఆకలితో ఉన్నవారికి అందిస్తున్నామన్నారు. ఆహారం తరలించడంలో ఇబ్బందు లు పడుతున్నామన్నా మని ఇందుకు ఓమిని వాహనం రూ.1.60 లక్షలు అవసరమవుతున్నాయని దాతలు సాయం అందించాలని కోరారు. వివరాలకు 9000544402 సెల్ నంబర్‌ను సంప్రదించాలన్నారు.

మగ్గంవర్క్‌పై మహిళలకు ఉచిత శిక్షణ ప్రారంభం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మహిళలకు మగ్గం వర్క్స్‌పై శిక్షణ కార్యక్రమాన్ని పెద్దమ్మగడ్డ, రాంపూర్‌లో కార్పొరేటర్ మునిగాల సరోజన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిరి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ డాక్టర్ పరికి సుధాకర్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు సిద్ధంకావాలని సూచించారు. సిరిసంస్థ ఆధ్వర్యంలో గత కొన్నేళ్లుగా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ, మగ్గం వర్క్ శిక్షణ ఇస్తూ వారికి ఆర్థికంగా బ్యాంకుల ద్వారా సహాయ సహకారాలు అందేలా దోహదపడుతున్నామన్నారు.ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సౌజన్యంతో బుధవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. అనంతరం కార్పొరేటర్ చేతుల మీదిగా మహిళలకు మగ్గం మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ షహదా, శ్రీకాంత్, కరుణ,రజిత, పద్మ సిరీస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కుమారస్వామి, రజిత, విజయలక్ష్మి, తిరుమల, రామ,ఐసిపిఎస్ సోషల్ వర్కర్ శ్రీనివాస్, కుమారస్వామి, టీచర్లు లత, శిరీష, మౌనిక, అర్చన, సుహాసిని, మాధవి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరులోగా రైతులకు తిరిగి రుణాలు ఇవ్వాలి : కలెక్టర్





నవతెలంగాణ-సుబేదారి

నెలాఖరులోగా మొదటి విడత రుణమాఫీ పొందిన రైతులకు రెన్యువల్‌చేసి తిరిగి రుణాలు ఇవ్వాల్సిందిగా అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో వ్యవసాయశాఖ అధికారులు, బ్యాంకర్స్‌తో రుణమాఫీపై బ్యాంకులవారీగా రుణమాఫీ నిధులు విడుదల, పంట రుణాల రెన్యువల్ పై సమీక్ష నిర్వహించారు .ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మండల వ్యవసాయ అధికారులు రైతులకు సమాచారం అందించి బ్యాంకుల దగ్గరకువెళ్లి రెన్యువల్ చేసుకునేలా చూడాలన్నారు. మండల పరిధిలో ఫిర్యాదుల కమిటీ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. బ్యాంకర్లు వారి వద్దకు వచ్చే ఫిర్యాధిదారుల వివరాలను ప్రతిరోజు కమిటీలకు పంపాలని సూచించారు. జిల్లా స్థాయిలోరోజు వారి ఫిర్యాదుల వివరాలను సమీక్షించవలసిందిగా జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. బ్యాంకు శాఖలు అన్నింటిలో ఫిర్యాదు కమిటీలు వివరాలను బ్యానర్ రూపంలో బ్యాంకుల దగ్గర ప్రదర్శించవలసిందిగా కోరారు. రుణమాఫీ పొందని రైతులను ఆందోళన చెందకుండా సమాధాన పరిచాల్సినబాధ్యత బ్యాంకర్లు, వ్యవసాయశాఖ అధికారులదేనన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్‌సింగ్, సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి, ఎల్ డిఎం శ్రీనివాస్, బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

కార్యాలయా ల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో రికార్డుల నిర్వహణ, చుట్టూ ఉన్న పరిసరాలు బాగుండే విధంగా ఆయా శాఖల అధికారులు చర్య లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని గ్రౌండ్, ఫస్ట్, సెకండ్ ఫ్లోర్లలోని ప్రభుత్వ కార్యాలయాలను కలెక్టర్ పరిశీలించి సంబంధించిన రికార్డుల నిర్వహణ, అధికారులు, సిబ్బంది గురించిన వివరాలను ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కలెక్టరేట్ లోని ప్రతి ప్రభుత్వ కార్యాలయం ముందు సంబంధిత శాఖ పేరు, అధికారి పేరు, హోదా తప్పనిసరిగా తెలుపుతూ కార్యాలయం ముందు బోర్డు ఉండాలన్నారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది విధి నిర్వ హణకు ఆఫీసుకు వచ్చినప్పుడుఎన్ఐసి సాంకేతిక సహకారంతో రూపొందించిన ముఖగుర్తింపు సంబంధించి ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అదనంగా ఉన్న భాగంను ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు ఉపయోగపడే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా ఉన్నతాధికారులు, అధికారులు పాల్గొన్నారు.

రుణమాఫీ హెల్ప్ డెస్క్‌సెంటర్ తనిఖీ

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు రుణమాఫీ పథకాన్ని ఈ నెల 18న ప్రారంభించడం జరిగింది. మొదటగా రూ.1లక్ష లోపు ఉన్నవారికి మాఫీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా రుణమాఫీ పథకంపై లబ్దిదారులకు ఎలాంటి సందేహాలు వచ్చినా వాటిని పరిష్కరించే దిశలో భాగంగా ప్రభుత్వం ప్రతి జిల్లా కేంద్రంలో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశించిన మేరకు హనుమకొండ జిల్లాలో ఈనెల 19వ తారీఖున జిల్లా కలెక్టర్‌ఆదేశంతో కలెక్టరేట్లో సహాయ కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. సహాయ కేంద్రంలో రుణమాఫీ పథకంపై సందేహాలున్న రైతులు సంప్రదించి నివత్తి చేసుకొనుటకు ఈ మొబైల్ నెంబర్ కు9494283284 ఫోన్ చేయవచ్చు లేదా నేరుగా సహాయ కేంద్రాన్ని సంప్రదించగలరని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తెలిపారు.

కలెక్టరేట్లో ఏర్పాటుచేసిన సహాయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడున్న అధికారులతో వచ్చిన విజ్ఞాపనలను లేదా ఫోన్ కాల్ లకు వెంటనే తగిన సమాచారం లబ్ధిదారులకు అందజేయవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో ప్రతీనెలా డ్రగ్స్‌పై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-సుబేదారి

పాఠశాలలు, కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో మత్తుపదార్థాల వాడకాన్ని నిర్మూలించడానికి వారిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో గంజాయి, నార్కోటిక్స్ వినియోగంపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ లఘు చిత్రాలు తయారు చేసి పాఠశాలలో, కళాశాలలో ప్రదర్శించాలని సూచించారు. పోలీసు ఎక్సైజ్ శాఖ లు తనిఖీలు చేసి మత్తుపదార్థాలను పట్టుకున్నప్పటికీని ఇంకను అందుబాటులో ఉంటున్నాయని వీటి లభ్యతను సమర్థవంతంగా నిర్మూలించాలని సూచించారు. మిషన్ మోడ్‌గా తీసుకొని అన్నివిద్యాసంస్థలలో చిత్రాలను ప్రదర్శించి పిల్లలలో వాటి దుష్ప్రభావం పై అవగాహన కల్పించాలన్నారు. తల్లిదండ్రులతో విద్యాసం స్థల్లో సమావేశాలు నిర్వహించి వారి పిల్లల పై శ్రద్ధ వహించేట్లు చేయాలని సూచించారు. ప్రతి శనివారం ఒకే ప్రాంతంలో ఉన్న పాఠశాలలో ఈ లఘు చిత్రాలను ప్రదర్శించాలని సూచించారు. నెలకొకసారి పాఠశాలలో, కళాశాలలో సమావేశాలు నిర్వహించి పిల్లలలో అవగాహన కల్పించాలని సూచించారు. మత్తు పదార్థాల నియంత్రణకు మీరు ఇప్పుడు చేస్తున్న కార్యక్రమాలను కొనసాగించాలని సూచించారు. సమావేశం అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నా ర్కోటిక్స్ నియంత్రణపై తయారుచేసిన ప్రహరీ క్లబ్ అనే గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.



ఈ కార్యక్రమంలో డిడబ్ల్యుఓ మధురిమ,పరకాల ఆర్డిఓ నారాయణ,ఏసిపి దేవేందర్ రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, స్వచ్ఛంద సంస్థల ప్ర తినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

భవిష్యత్ తరాలకు ఆశాకిరణం కేటీఆర్ : దాస్యం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భవిష్యత్ తరాలకు ఆశాకిరణం మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఎమ్మెల్యే కేటీఆర్ జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కేటీఆర్ నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని బుధవారం భద్రకాళి ఆలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు, కేటీఆర్ పేరిట అర్చన, అభిషేకం, అమ్మవారికి కుంకుమ పూజ చేశారు. అమ్మవారి కటాక్షాలు కేటీఆర్‌పై, బీఆర్ఎస్ పార్టీపై, పార్టీ శ్రేణులపై ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. హనుమాన్, సాయిబాబా, గణపతి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం ధార్మిక భవనంలోని వేద పాఠశాల విద్యార్థులకు వేద గ్రంధాలను, వస్త్రాలను కేటీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా అందజేశారు. ఈ సందర్భంగా వేద పండితులు కేటీఆర్‌పేరిట ప్రత్యేక పూజలు, ప్రార్ధనలు చేశారు. ఆశీర్వచనాలు అందించారు. గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా చిరు వ్యాపారులకు గొడుగులను అంద జేయడం జరిగింది. హనుమకొండ చౌరస్తా ప్రాంతం, అశోక జంక్షన్ సమీపంలో, మర్కాజి స్కూల్ దగ్గర్లో తదితర ప్రాంతాల్లో రోడ్ల వెంట ఉన్న చిరువ్యాపారులకు గొడుగులను అందజేశారు. పేదల పక్షపాతి బీఆర్ఎస్ అని, సామాన్యుల తరపున బీఆర్ఎస్ పోరాడుతుందని అన్నారు.

కార్యక్రమంలో టీజీఏ రాష్ట్ర అధ్యక్షులు మర్రి యాదవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు దాస్యం విజయ్ భాస్కర్, జోరిక రమేష్, సిరాజుద్దీన్, మేకల బాబురావు, కుసుమ లక్ష్మీ నారాయణ, తండమల్ల వేణు, మాజీ ఎంపీపీ రఘు, నాయకులు నరెడ్ల శ్రీధర్, సల్వాజీ రవీందర్ రావు, బుద్దె వెంకన్న, రామ్మూర్తి, మైనార్టీ నాయకులు నయీమొద్దీన్, ఖుద్దూస్, డివిజన్ అధ్యక్షులు, విద్యార్థి నాయకులు, యువజన నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

న్యూ లయోలా హై స్కూల్లో గ్రీన్ డే వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

న్యూలయోలా హై స్కూల్, కుమార్ పల్లి మార్కెట్, హనంకొండ లో గ్రీన్ డే సెలబ్రేషన్స్ అంగరంగ వైభవంగా జరిగాయి. ప్రీ ప్రైమరీ ప్రైమరీ విద్యార్థులు గ్రీన్ కలర్ డ్రెస్సుల్లో హాజరై, గ్రీన్ కలర్‌లో ఉన్న వస్తువులను వెజిటేబుల్స్, ఫ్రూట్స్, అనిమల్స్ గురించి ప్రదర్శించారు. కొంతమంది విద్యార్థులు చెట్ల రూపంలో తయారై, చెట్ల ఆవశ్యకతగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ తాడిశెట్టి క్రాంతికుమార్ గౌతమ బుద్ధుడికి పూలను అర్పించి, ప్రిన్సిపల్ చంద్రశేఖర్ ఉపాధ్యాయులుతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ ఆవరణను గ్రీనరీగా అలంకరించి, గ్రీనరీ ద్వారా ప్రపంచం సస్యశ్యామలంగా మారి, క్లైమేట్ ఎన్విరాన్మెంట్ కాపాడుకోవాల్సిన ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.



కాంగ్రెస్ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గే పరిస్థితి లేదు

సీపీఎం జిల్లా నాయకులు మంద మల్లేశం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాంగ్రెస్ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గే పరిస్థితి సీపీఎం గుడిసె వాసులకు లేదని సిపిఎం జిల్లా నాయకులు మంద మల్లేశం అన్నారు. హన్మకొండలోని గ్రేటర్ కార్పొరేషన్ 2 డివిజన్ లో భగత్ సింగ్ నగర్ వ్యవస్థపక అధ్యక్షులు, సిపిఎం జిల్లా నాయకులు మంద మల్లేశం బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2వ డివిజన్ భగత్ సింగ్ నగర్ ప్రజలు తన వల్ల ఇబ్బంది పడుతున్నట్లు కాంగ్రెస్ శ్రేణులు అసత్య ఆరోపణలు చేస్తున్న మదాసి అజయ్, భాస్కర్, జనగామ కష్ణ, కందికొండ రవి మా కాలనీ వాసులతో ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 8నెలలలో అభివద్ధి కోసం ఎలాంటి అభివద్ధి పనులకు శంకుస్థాపన చేయలేదు. భగత్ సింగ్ నగర్ కాలనీలో గత 12 సంవత్సరాల అందరూ కలిసికట్టుగా ఐక్యమత్యంగా ఉంటున్నారని పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్, భూకబ్జా దార్ల నుండి కాలనీ రక్షిస్తూ ప్రశాంతంగా జీవిస్తున్నామని తెలిపారు. భగత్ సింగ్ కాలనీ వాటర్ ప్లాంట్ ఏర్పాటు కు తాను వ్యతిరేకం కాదని, బాలవికాస స్వచ్ఛంద సంస్థ ద్వారా మా కాలనీలో వాటర్ ప్లాంట్ కావాలని మేము అందరం చందా ద్వారా రూ.65 వేలు ప్రసాద్‌కు ఇవ్వడం జరిగిందన్నారు. 12ఏండ్ల నుంచి కాంగ్రెస్ నాయకులు ఎక్కడ ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కొంత మంది నాయకులు విర్రవీగుతున్నారని ఆరోపించారు. మద్యం మత్తులో కాంగ్రెస్ శ్రేణులు మహిళల పట్ల అసభ్య ప్రవర్తన చేస్తున్న సందర్భంలో పోలీస్ స్టేషన్‌లో కేసులు కూడా పెట్టినట్టు తెలిపారు.

మేము కాలనీ వాసుల సహకారంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం బేస్‌మెంట్ వరకు నిర్మిస్తే... కాంగ్రెస్ శ్రేణులు రూమ్ కట్టడం సరికాదని, వాటర్ ప్లాంట్ ముసుగులో బిజినెస్ చేసుకోవడానికి కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పేరుతో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో వేసుకున్న గుడిసె వాసుల జోలోలికి వస్తే సహించబోమన్నారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ నగర కాలనీ అభివద్ధి కమిటీ సభ్యులు ఒంటెల పాయయ్య, చెట్టుపల్లి అమత, మండల అనిత, మడి కంటి రాజు, జనగాం యమునా, తోగురు భిక్షపతి, ఉడుత అశోక్, లలిత, సుశీల స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ఆదేశాలతో లోవోల్టేజి సమస్య పరిష్కారం

నవతెలంగాణ-హసన్‌పర్తి



గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ పరిధి వంగపహాడ్ ఎస్సీ కాలనీలో లోఓల్టేజ్ సమస్య ఉందని ప్రజలు ఎమ్మెల్యే నాగరాజు దష్టికి తీసుకు వచ్చారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నాగరాజు విద్యుత్ అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో స్పందించిన విద్యుత్ అధికారులు ఎస్సీ కాలనీలో లోఓల్టేజ్ సమస్యను పరిష్కరించారు. 15 కెవి ట్రాన్స్ ఫార్మర్ బదులు 25 కేవి ట్రాన్స్ ఫార్మర్ గా మార్చి సమస్యను పరిష్కరించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో ఎలక్ట్రికల్ సిబ్బంది బుధవారం 15 కెవి ట్రాన్స్ ఫార్మర్ మార్చి 25 కేవీ ట్రాన్స్ ఫార్మర్ మనీ ఏర్పాటు చేసి ఎస్సీ కాలనీలో లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు సహకరించిన ఎమ్మెల్యే నాగరాజుతో పాటు కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, మాజీ ఎంపీటీసీ మార్త రవీందర్, డిసిసిబి మాజీ డైరెక్టర్ పోలం అనిల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్.రవీందర్, మాజీ కార్పొరేటర్ బానోత్ కల్పనతో పాటు కాంగ్రెస్ నాయకులకు కాలనీవాసులు కతజ్ఞతలు తెలిపారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-సుబేదారి



ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సుబేదారి ఆర్ట్స్ కళాశాల ముందు హనుమకొండ హైదరాబాద్ జాతీయ రహదారిపై నిన్న ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్‌లో తెలంగాణకు ముఖ్యంగా విద్యారంగానికి విధుల కోతను నిరసిస్తూ తల లేని కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మని దగ్ధం చేయడం జరిగింది. బుధవారం ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో విద్యార్థి వ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ తలలేని కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధంచేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లాకార్యదర్శి మంద శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి మొండి చేయి చూపిందన్నారు. యూజీసీకి భారీగా నిధులు తగ్గించారని,గత బడ్జెట్లో ఇచ్చిన కేటాయింపుల ప్రస్తావన లేదన్నారు. ఉన్నత విద్యను ప్రైవేట్‌పరం చేసి, కార్పోరేట్ కు ఊడిగం చేసేందుకే ఈ బడ్జెట్ రూపొందించారని అన్నారు. నూతన విద్యావిధానం-2020 అమలు అంటూనే, కనీసం ఎన్.ఇ.పి ప్రస్తావించిన బడ్జెట్ కేటాయింపులు లేవుని అన్నారు. దీనికి నిరసనగా తల లేని కింద ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశామని అన్నారు. బడ్జెట్‌లో తెలంగాణ ఊసేఎత్తకపోవడం కేంద్ర ప్రభుత్వం సిగ్గుమాలిన చర్య అని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ పక్షాన నిరసన వ్యక్తం చేశామన్నారు.

ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు స్టాలిన్ మంద శ్రీకాంత్ మాట్లాడుతూ కేంద్రం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ విద్యారంగానికి తీవ్ర మొండిచేయి చూపించింది.బడ్జెట్ ను సవరించి, విద్యా అభివృద్ధికి ప్రభుత్వ రంగంలో ఉన్నత విద్య అభివద్ధి కోసం చర్య లు తీసుకొని నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బిరెడ్డి జస్వంత్, సహాయ కార్యదర్శి అనూష, జిల్లాకమిటీ సభ్యులు అబ్బుగొని అరుణ్ కుమార్, నాయకులు సాయి , అభిషేక్, సృజన్, రాహుల్, మణితేజ, భరత్, విజయ్, వివేక్, నాని, పెద్ద ఎత్తున విద్యార్థి పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో గిరిజనులకు అన్యాయం : టీజీఎస్

నవతెలంగాణ-నయీంనగర్



కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్లో గిరిజన సంక్షేమానికి భారీగా పెంచినట్టు అంకెలగారడి చేసి గిరిజనులకు తీవ్ర అన్యాయం చేసిందని తెలంగాణ గిరిజన సంఘం (టీ జీ ఎస్) హనుమకొండజిల్లా ప్రధాన కార్యదర్శి వి.వీరన్ననాయక్ విమర్శించారు. బుధవారం రాంనగర్‌లో గిరిజన సంఘం ముఖ్యుల సమావేశము జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వీరన్ననాయక్, జిల్లా అధ్యక్షుడు పల్లంకొండ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం వీరన్న నాయక్ మాట్లాడుతూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రసంగంలో అవాస్తవాలు మాట్లాడారని అన్నారు.గిరిజన సంక్షేమానికి గతేడాది 7273 కోట్లు కాగా ఈ ఏడాది బడ్జెట్లో ఏకంగా 13000 కోట్లు కేటాయించినట్టు చెప్పడం పార్లమెంటు సాక్షిగా గిరిజన సమాజాన్ని తప్పుదోవ పట్టించడమేనని విమర్శించారు. గతేడాది బడ్జెట్లో 12461 కోట్లు కేటాయించిన వాస్తవాన్ని చెప్పకుండా సవరించిన అంచనా 7273 కోట్లు మాత్రమే చెప్పి అంకెల గారడీకి పాల్పడిందన్నారు. కేవలం 539 కోట్లను మాత్రమే పెంచి ఈ ఏడాది బడ్జెట్లో 13 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. ములుగులో గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నామని ఎన్నికల ముందు గొప్పగా ప్రకటించి బడ్జెట్లో ఒక్క రూపాయి కేటాయించకుండా సెంట్రల్ యూనివర్సిటీ గ్రాంట్లలో విలీనం చేశామని చెప్పడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని నిర్మించలేమని చేతులెత్తేయడం గిరిజనులకు ద్రోహం చేయడమేనని అన్నారు. సబ్ ప్లాన్ కు గత బడ్జెట్లో 102 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో 1 లక్షా 19 వేల కోట్లు కేటాయించగా ఇందులో కేవలం 25 శాతం నిధులను మాత్రమే ఖర్చు చేసి మొత్తం ఖర్చు చేశామని దొంగ లెక్కలు చూపుతున్నారన్నారు. ఈ ఏడాది సబ్ ప్లాన్ కింద 1 లక్షా 24 వేల కోట్లు కేటాయించిందని సబ్ ప్లాన్ నిధులు నేరుగా గిరిజనుల అభివృద్ధికే ఖర్చు చేయాలని ఇతర జనరల్ పథకాలకు దారి మళ్లించకూడదన్నారు.

ఈ సమావేశంలో బి.జగన్, డి.రమేష్, బి.తిరుపతి తడితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో.. తెలంగాణకు మొండిచేయి..

ప్రధాని అన్ని రాష్ట్రాలకా.. కొన్ని రాష్ట్రాలకేనా..?

ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్..



నవతెలంగాణ-మల్హర్‌రావు

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై తెలంగాణకు మొండి చేయి చూపారని, మోడీ దేశంలోని అన్ని రాష్ట్రాలకు ప్రధాన మంత్రి లేక కొన్ని రాష్ట్రాలకేనా అని ఉత్తర తెలంగాణ మాలమహానాడు అధ్యక్షుడు పీక కిరణ్, యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్‌లు ప్రశ్నించారు. కాటారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో మెజారిటీ ప్రజలు తిరస్కరించినా ప్రధాని నరేంద్ర మోడీ తన కుర్చీని కాపాడుకునేందుకు కొన్ని రాష్ట్రాల సీఎంలకు భయపడి ఆరాష్ట్రాలకు అధిక నిధులు కేటాయిస్తు న్నారన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిజెపి పార్టీకి 8 ఎంపీ సీట్లు ఇవ్వగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బడ్జెట్‌లో తెలంగాణ పేరు పలకకపోవడం, చిల్లి గవ్వ కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వ రంగాలు, పబ్లిక్ సెక్టార్ లలో దాదాపు రూ.30 లక్షల ఖాళీలను భర్తీ చేయడం గురించి ప్రస్తావిం చలేదన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో పూర్తిగా నిర్లక్ష్యం చేయబడిందన్నారు. అదే విధంగా ఇటీవలి కాలంలో వరుస ప్రమాదాలు జరిగినా బడ్జెట్‌లో రైల్వే భద్రత గురించి ప్రస్తావించలేదన్నారు. మొత్తానికి ఈ బడ్జెట్ యు వత, విద్యార్థి వ్యతిరేకం, ప్రజావ్యతిరేకమైనదని, కేవలం బీజేపీ కార్పొరేట్ మాస్టర్లకు మాత్రమే ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో నాయక పోడు సేవా సంఘం జిల్లా నాయకులు దయ్యం పోచయ్య పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వం పై విమర్శలా..

పుట్ట మధు తెలిసీ తెలియని ఆరోపణలు చేయడం సిగ్గు చేటు..

మహదేవ్‌పూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాపు



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ప్రాత్రి కేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసం దర్భంగా మహ దేవ్‌పూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాపు మాట్లాడారు. టీఆర్ఎస్ పార్టీ నాయకులు పుట్ట మధు ఇటీవల మేడిగడ్డ ప్రాజెక్టును సందర్శించి కాంగ్రెస్ పార్టీ పై తప్పుడు ప్రచారం చేస్తూ అవాకులు చెవాకులు మాట్లాడుతూ వారు కట్టిన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ సక్రమంగా నిర్మించలేదని, కేంద్ర జెలశక్తి శాఖ బృందం డ్యామ్ సేఫ్టీఅధికారులు ప్రాజెక్ట్ ను సందర్శించి మేడిగడ్డ ప్రాజెక్టులో నీళ్లు నిల్వ ఉంచితే ప్రాజెక్టు కూలిపోయే ప్రమాదం ఉందని నిపుణులు చెప్పిన విషయాన్ని పుట్ట మధుకర్‌కు తెలియక పోవడం శోచనీయమని ఆయన మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహచర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన అనతికాలంలోనే అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.. ఈకార్యక్రమంలో పాక్స్ చైర్మన్ సల్లా తిరుపతి రెడ్డి, మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్, తాజా మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కటకం అశోక్, మాజీ ఉపసర్పంచ్ మోతే సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

వేయిట్ లిఫ్టింగ్ జిల్లా అధ్యక్షునిగా లకావత్ శ్యామ్‌లాల్ ఎన్నిక



నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వేయిట్ లిఫ్టింగ్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షునిగా లకావత్ శ్యామ్ లాల్ ని ఎంపిక చేసినట్లు తెలం గాణ వేయిట్ లిఫ్టింగ్ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు శృతి తెలిపారు. ఈసందర్భంగా భూపా లపల్లి జిల్లా నూతన అధ్యక్షుడు శ్యామ్ లాల్ మాట్లా డుతూ జనరల్ సెక్రెటరీ కుమారస్వామి, ట్రెజరరీ అజయ్‌ల సహ కారంతో జిల్లాలో వేయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులకు అండగా ఉంటామని, నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్నటువంటి యువతను ప్రోత్సహించే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈఅవకాశాన్ని కల్పించినటువంటి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలికి ధన్యవాదాలు తెలిపారు.

మహాదేవ్‌పూర్ వాసి అశోక్‌యాదవ్‌కు రాష్ట్ర స్థాయి అవార్డు ప్రధానం



నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండ లానికి చెందిన జాగరి అశోక్‌యదవ్ అనే యువకుడికి సీఎస్సీ ఈగ వర్నెన్స్ ద్వారా ఉత్తమ సేవలం దించినం దుకుగాను రాష్ట్ర స్థాయి అవార్డును అందుకున్నారు. మినిస్ట్రీ ఆఫ్ ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇండియా ద్వారా గ్రామీణ స్థాయిలో వీఎల్ఈ(విలేజ్ లెవెల్ ఎంటర్ ప్రెన్యూర్) ఆన్‌లైన్‌ద్వారా పీఎం కిసాన్, పీఎం విశ్వకర్మ ఈశ్రమ్, టెలీ లా, ఆధార్‌అప్‌డేట్, పాన్ కార్డు, బ్యాంకింగ్ వంటి సర్వీసుల్లో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఎనిమిది మందిని ఎంపిక చేయగా అందులో అశోక్ కు అవకాశం కలిగింది. కామన్ సర్వీస్ సెంటర్ ఆవిర్భవించి 15సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సీఎస్‌సీ దివాస్ కార్యక్రమం ద్వారా హైదరాబాద్ లోని సెస్ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించగా సెర్ప్ స్టేట్ డైరెక్టర్ నర్సింహారెడ్డి, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈకార్యక్రమంలో సీఎస్సీ స్టేట్ హెడ్ సునీల్ రెడ్డి, మోడల్ సీఎస్సీ రాష్ట్ర సీనియర్ మేనేజర్ బెతోజు హరికృష్ణ, భూపాలపల్లి జిల్లా మేనేజర్ రేపాల మాధురి, వీఎల్‌ఈలు తదితరులు ఉన్నారు.

విద్యార్థినిలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం..

వసతి గృహ నిర్వహణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు



నవతెలంగాణ-గణపురం

బీసీ బాలికల వసతిగృహం విద్యార్థినిలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని బీసీ సంక్షేమ శాఖ సహాయ అధికారి దాడోల్ల క్రాంతి కిరణ్, వసతి గృహ సంక్షేమ అధికారి గౌరోజు మాధవీలు తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ (భారీ వర్షాల వల్ల ప్రస్తుత భవనం కొన్ని గదుల్లో పెచ్చులూడి పడుతున్నాయని దీంతో విద్యార్థినిలను ఇంటికి పంపించడం జరిగిందన్నారు. వసతి గృహం పరిస్థితిని జిల్లా కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారం రోజుల్లో విద్యార్థినిలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని వారన్నారు. విద్యార్థినిల తల్లిదండ్రులు ఎలాంటి ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, వసతి గృహంలో ఉన్న విద్యార్థినిలందరికీ వసతి కల్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. హాస్టల్ పరిస్థితి పై ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అడిగి తెలుసుకున్నారని, వారం రోజుల్లోగా సమస్య పరిష్కరిస్తామని చెప్పారని వారన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి: ఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

వాతావరణ సమతుల్యత, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సం రక్షించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పిలుపు నిచ్చారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో కలిసి ఘనంగా వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించిన ఎస్పీ మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ పచ్చటి మొక్కలు నాటడమంటే భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వడ మేనన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే బాధ్యతను స్వీకరించాలని, నాటడంతోపాటు, వాటి సరంక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. వనమ హోత్సవం కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు ముందుడాలని, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్దేశిత మొక్కలు నాటాలన్నారు. ఈకార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు నగేష్, శ్రీకాంత్, రత్నం ఆర్ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి: కలెక్టర్



నవతెలంగాణ-భూపాలపల్లి

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించి పారిశ్రామిక వేత్తలు గా ఎదగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయ సమావేశపు హాలులో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళాశక్తి కార్యక్రమంపై మండల, జిల్లా మహిళా సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో అవగాహన సమీక్షా సదస్సు నిర్వహించారు. మహిళా సమాఖ్యల ద్వారా 13 అంశాలలో వ్యాపారులు నిర్వహణకు అవకాశం ఉన్నదని, మహిళా శక్తి యూనిట్లు ఎంపికపై మహిళా సమాఖ్య సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. మహిళా శక్తి కార్యక్రమంపై మహిళలకు అవగాహన కల్పించడానికి ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 11 మండల, ఒక జిల్లా సమాఖ్యలున్నాయని తెలిపారు. 364 గ్రామ సమాఖ్యలు, 8050 మహిళా స్వయం సహాయక సంఘాల్లో 84645 మంది సభ్యులున్నారని తెలిపారు. వీటిలో 66 దివ్యాంగుల సంఘాలున్నట్లు తెలిపారు. ఈఆర్థిక సంవత్సరం 255.82 కోట్లు బ్యాంక్ లింకేజీ లక్ష్యం కాగా ఇప్పటి వరకు 61.06 కోట్లు లాక్ష్యాన్ని సాధించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల మహిళల జీవనోపాధిని మెరుగుపరచడానికి మహిళా శక్తి కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాలలో అత్యంత పటిష్టమైన వ్యవస్థ మహిళా సంఘాలేనని ఆర్థిక సాధికారత, సంపద సృష్టికి మహిళా సంఘాలు కేంద్రాలుగా మారడం ద్వారా అర్థికాభివృద్ధి సాధనకు అవకాశం కలుగుతుందని తెలిపారు. 13 యూనిట్లు ఏర్పాటు లక్ష్యం కాగా 4561 మందిని ఎంపిక చేయాల్సి ఉన్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు ఏర్పాటు ద్వారా వ్యాపారాలను ప్రోత్సహించి మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడం మహిళా శక్తి ప్రధాన లక్ష్యమన్నారు. సూక్ష్మ తరహా పరిశ్రమలను గుర్తించి, సంఘాలను ప్రోత్సహించడం, ఆయా సంఘాలలో మహిళలు తమ నైపుణ్యాలకు తగ్గ వ్యాపారులు ఎంచుకుని, అవసరమైన నైపుణ్యాన్ని అందించడం ద్వారా వ్యాపారాభివృద్ధికి అవసరమైన ఆర్థిక సహకారం కోసం బ్యాంక్ లింకేజీల ద్వారా రుణాలు అందుచేయనున్నట్లు తెలిపారు. ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పనకు అవసరమైన ప్రణాళికలు, సహకారం అందివ్వడం మహిళాశక్తి పథక లక్ష్యమన్నారు. మహిళా శక్తి పథకంలో జిల్లాలో మైక్రో ఎంటర్ప్రైజెస్, పర్మనెంట్ స్టిచింగ్ సెంటర్లు, పాడి గేదెల పెంపకం, మొబైల్ ఫిష్ అవుట్ లెట్, పాల డైరీల ఏర్పాటు, మీ-సేవా కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కష్టం హైయరింగ్ కేంద్రాలు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ తదితర 13 రకాల జీవనోపాధిల కల్పన జరుగుతుందని సూచించారు. మహిళా సంఘాలు బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా శక్తి పథకం అద్భుతమైన కార్యక్రమమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా మన జిల్లాను ఆదర్శంగా తయారు చేయాలని సూచించారు. మహిళా సంఘాలు ద్వారా జిల్లాలో ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులు, అంగన్‌వాడీ చిన్నారులకు ఏకరూప దుస్తులు కుట్టించే కార్యక్రమాన్ని చేపట్టామని, అలాగే అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన పనులు అప్పగించామని తెలిపారు. యూనిఫామ్స్ కుట్టే పనులు పూర్తి అయ్యాయని తదుపరి మాల్స్, ఏజెన్సీల నుండి దుస్తుల ఆర్డర్లు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్డీఓ కు సూచించారు. నాణ్యత పాటించడం వల్ల వ్యాపారం వృద్ధి చెందుతుందని, తద్వారా మీరే ఇతరులకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదుగుతారని ఆయన తెలిపారు. మన జిల్లాలో ప్రసిద్ధి చెందిన కాళేశ్వరం, కొడవ టంచ దేవాలయాలు, పాండవుల గుట్ట వంటి పర్యాటక ప్రాంతాలున్నాయని అలాంటి తదితర జన సంచారం ఉండే ప్రాంతాలలో క్యాంటీన్లు ఏర్పాటు చేయాలన్నారు. ఆహార పదార్థాలు తయారీలో నాణ్యత పాటించాలన్నారు. ఇష్టపడి పనిచేస్తే చేపట్టిన ప్రతి పని విజయవంతం అవుతుందని, తద్వారా ఆర్థికాభివృద్ధి సాధన జరుగుతుందని తెలిపారు. ఎంచుకున్న వ్యాపార రంగాలపై గ్రామ, మండల, జిల్లా సమాఖ్య సమావేశాల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. మహిళా శక్తి పథకానికి ఆసక్తి, అనుభవం, చేయాలన్న సంకల్పం ఉన్న లబ్ధిదారులను ఎంపిక ఆగష్టు 1వ తేదీ వరకు ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కేంద్రంలో విజయ పాల సేకరణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తృణ ధాన్యాల తయారును కూడా ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని డిఆర్డీఓను ఆదేశించారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ నరేష్, అదనపు డిఆర్డిఓ గోవింద రావు, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు బండారు మంజుల, కార్యదర్శి స్వరూప, మండల గ్రామ సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు తయారు చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం చేకూరే, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహిళా సంఘాలకు పిలుపునిచ్చారు. బుధవారం ఐడీవోసీ కార్యాలయంలో ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో భాగంగా నూతన ఆవిష్కరణలు గోడపత్రిక ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తక్కువ ఖర్చుతో ఎక్కువ పనితీరు కనబరిచేవి, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఇలాంటి ఆవిష్కరణలను ప్రభుత్వం వినియోగించు కుంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ (టిఎస్ఐసి) గ్రామీణ ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు, రాష్ట్రమంతటా గ్రామీణ స్థాయి నుంచి ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం ద్వారా ఆవిష్కరణల సంస్కృతిని పెంపొందించి, ఆవిష్కర్తలను వెలికితీసి, ప్రోత్సాహం కల్పించే విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. మనం రోజు చేసే కార్యకలాపాలకు సంబంధించి పరిష్కరించేందుకు ఈ ఆవిష్కరణలు దోహదపడతాయన్నారు. మీ



ఆవిష్కరణ వివరాలు 91006 78543 నంబర్ కు వాట్సప్ చేయాలని, ఇతర వివరాలకు జిల్లా ఇన్నోవేషన్ సెల్ ఇంచార్జి జాడి నరేందర్ 9440411878కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ గోడ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిఆర్డీఓ నరేష్, డీపీఆర్వో శ్రీనివాస్, అదనపు డిఆర్డీఓ గోవిందరావు, డీపీఎంలు, ఏపీఎంలు, సీసీలు, మండల, జిల్లా గ్రామ సమాఖ్యల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి జ్వర సర్వే ప్రక్రియ పకడ్బంధీగా నిర్వహించాలి



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపలి/గణపురం

ఇంటింటి జ్వర సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, గణపురం మండలం చెల్పూర్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. జ్వర సర్వే ప్రక్రియపై ప్రతిరోజు తనకు నివేదికలు అందజేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపి రిజిస్టర్‌లను పరిశీలించారు. ఆసుపత్రికి ఎలాంటి వ్యాధులతో బాధపడే వైద్య సేవలకు వస్తున్నారని, వైద్య సేవల గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలు మొత్తం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరంతరాయ వర్షాలు వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, జ్వర సర్వే ముమ్మరంగా చేయాలన్నారు. జ్వర సర్వే వివరాలు పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. పాము వంటి విష జంతవుల వ్యాక్సిన్, అత్యవసర మందులు అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మహాదేవపూర్, మహా ముత్తారాం, కాటారం, పలిమెల మండలాల్లో ఎన్‌సి డి సర్వే (నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) చేయాలని తెలిపారు. జ్వరాలు ప్రభలే గ్రామాల్లో అత్యవసర వైద్య సేవల క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు అందించాలన్నారు. వైద్య క్యాంపులు నిర్వహణపై ప్రజలకు సమాచారం తెలిసేలా ముందస్తుగా ఆయా గ్రామాల్లో టాం టాం.. ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. మహాదేవ్‌పూర్ ఆసుపత్రిలో ప్రసూతి సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రసూతి వైద్యాధికారి నియామకానికి చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. ఆసుపత్రుల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. కార్పొరేట్ ఆసుపత్రుల సమన్వయంతో జిల్లాలో మెగా ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ఉప వైద్యాధికారి డాక్టర్ కొమరయ్య, డాక్టర్ చిరంజీవి, ప్రోగ్రాం అధికారులు శ్రీదేవి, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో.. తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం..

సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్

బడ్జెట్ పత్రాలను తగలబెట్టిన సీపీఐ నాయకులు..

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి అనేక హామీలు ఇచ్చారని బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కారల్ మార్క్స్ కాలనిలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశారని బడ్జెట్ పత్రాలను తగలపెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎనమిది మంది ఎంపీలు, ఎనమిది మంది ఎమ్మెల్యేలు ఉండి ఇద్దరు కేంద్ర మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తూ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతన్ సుమారు రెండు గంటల పాటు మాట్లాడినప్పటికీ ఒక్క మాట కూడా తెలంగాణ రాష్ట్రం పేరు ప్రసంగించలేదని విభజన సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమకు, ములుగులో గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించకపోవడం చాలా సిగ్గుచేటన్నారు. వ్యవసాయరంగానికి, విద్యారంగానికి, పరిశ్రమలకు, అధిక నిధులు కేటాయిం



చకపోవడం చాలా దారుణమన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలన్ని అంబానికి, ఆదానికి కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి ప్రభుత్వం పైన అన్ని రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వం పైన పోరాటాలు చేయాలని కోరారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో కేంద్ర బడ్జెట్ పైన చర్చ జరిపి తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు క్యాథరాజు సతీష్, నూకల చంద్రమౌళి, వేముల శ్రీకాంత్, ఆరబోయిన వెంకటేష్, పీక రవికాంత్, పొనగంటి లావణ్య, మరాటీ కాంతారావు, యాకూబ్ పాషా, గోలి లావణ్య, వనిత, సంధ్య, శ్రీలత, స్వప్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీకి వరద తాకిడి..

85 గేట్లు ఎత్తివేత..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

తెలంగాణ-మహారాష్ట్రలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాళే శ్వరం ప్రాజెక్టుకు భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో గోదావరి ప్రాణహిత నదులకు వరద ప్రవాహం పోటెత్తి బుధవారం మేడిగడ్డ బ్యారేజీకి 7 లక్షల 87 వేల 400 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో అధికారులు 85 గేట్లు ఎత్తి అదే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు. అన్నారం బ్యారేజీకి 19600 నీటి ప్రవాహం రావడంతో 66 గేట్లు ఎత్తి అదే స్థాయిలో పదులుతున్నారు. భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండడంతో ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

మొక్కలను నాటి సంరక్షించాలి: డీఎస్పీ

కాళేశ్వరం పీఎస్‌లో వనమహోత్సవం



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో కాళేశ్వరం పోలీసుల ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా బుధవారం కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ పచ్చదనం ఎంతో ప్రాముఖ్యమనే నాటిన మొక్కను సంరక్షించుకోవాలని పోలీసులను కోరారు. అనంతరం పోలీసు సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. సిబ్బందికి ఎలాంటి సమస్యలన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు అనంతరం డీఎస్పీ పోలీసు స్టేషన్ ల ఫైళ్లను తనిఖీలు చేశారు. భారీ వర్షాల కారణంగా సెలవుపై తమ ఇండ్లకు వెళ్ళకుండా ప్రజలకు సేవలందించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. అనంతరం డీఎస్పీ గోదావరి పుష్కర ఘాట్ తీరాన్ని సందర్శించి వరద ఉధృతిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మహాదేవపూర్ ఎస్ఐ కే ప్రవీణ్ కుమార్, కాళేశ్వరం ఏఎస్ఐ రాజేశం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్డీవో వాహనం ఢీకొట్టిన ఘటనలో..

చికిత్స పొందుతూ సడాల ఎల్లయ్య మృతి



నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని పరకాల-భూపాలపల్లి జాతీయ రహదారి కొంపల్లి క్రాస్ వద్ద మంగళవారం భూపాలపల్లి ఆర్డీవో మంగీలాల్ వాహనం ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన ప్రమాదంలో తీవ్ర గాయాల పాలైన ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు పుల్లూరు రామయ్య పల్లెకు చెందిన పర్శ సంపత్, కొంపెల్లి గ్రామానికి చెందిన సడాల ఎల్లయ్యలు తీవ్రంగా గాయపడి పరిస్థితి విషమంగా ఉండటంతో క్షతగాత్రులను ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్యులు చికిత్స అందిస్తుండగా బుధవారం చికిత్స పొందుతూ సడాల ఎల్లయ్య మృతి చెందారు.మరొకరి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బంధువులు కోరారు.

విద్య రంగ సమస్యలు పరిష్కరించాలి: ఎస్ఎఫ్ఐ

అసెంబ్లీ సమావేశాలలో విద్యారంగంపై ప్రత్యేక చర్చ జరపాలి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమారి రాజ్ కుమార్ అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సంఘమిత్ర డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగంలో అనేకమైనటువంటి సమస్యలతో విద్యారంగ సమస్యల తో సతమతమవుతున్న ప్రభుత్వానికి పట్టదా అని ఆవేదన వ్యక్తం చేశారు విద్యా రంగానికి అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర బడ్జెట్ లో 30శాతం నిధులు కేటాయించాలని పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ 8.వేల కోట్లపైగా పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని, ఎస్ఎంహెచ్ హాస్టల్స్ పరిస్థితి రోజురోజుకు దారుణమైన పరిస్థితి ఎదురవుతోందని, వర్షాకాల ప్రభావంతో ఎస్ఎంహెచ్ హాస్టల్ విద్యార్థులకు తీవ్రమైన అనారోగ్యానికి గురి అవుతున్నారని, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలు శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కళాశాల వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన సమర శీల పోరాటలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గోమాత నరేష్, జిల్లా కమిటీ సభ్యులు స్వామి, ఈశ్వర్, అఖిల్, శివ, కేశవ, తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

- జనగామ ఆర్టీసీ డిపో మేనేజర్ స్వాతి

నవతెలంగాణ-జనగామ



రోడ్డు ప్రమాదాల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జనగామ ఆర్టీసీ డీఎం ఎస్.స్వాతి సిబ్బంది, డ్రైవర్లకు సూచించారు. ప్రమాద రహిత వారోత్సవాలను బుధవారం ఆర్టీసీ డిపో ఆవరణలో మేనేజర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎం మాట్లాడుతూ జనగామ డిపోను ప్రమాదాల రహిత డిపోగా తీర్చిదిద్దేందుకు కార్మికులు కషి చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు డ్రైవర్లు తగు జాగ్రత్తలు తీసుకుని ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జనగామటౌన్ ఎస్ఐ ఆదికేశవులు పాల్గొని ట్రాఫిక్ నిబంధనలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో అధికారులు అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్, అజయ్, యాదమణి రావు, రమేష్, ఆర్టీసీ, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న తహశీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-జఫర్‌గడ్



బదిలీపై వెళ్తున్న తహశీల్దార్ ఆంజనేయులు, ఇంచార్జ్‌తహశీల్దార్ హరిప్రసాద్‌ను బుధవారం మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) మం డల కార్యదర్శి రాపర్తి సోమయ్య, నాయకులు కాట సుధాకర్, గుండె బోయిన రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు సహజం, జ్ఞాపకాలు పదిలం

నవతెలంగాణ-జనగామ



ఉపాధ్యాయులకు బదిలీలు సహజమని పనిచేసిన కాలంలో విద్యార్థుల మదిలో మన జ్ఞాపకాలు పదిలంగా ఉంటాయని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ యాష్మిన్ సుల్తాన అన్నారు. ధర్మకంచ ఉన్నత పాఠశాలలో జరిగిన వీడ్కోలు, ఆహ్వాన అభినందన సమావేశం హెచ్ఎం శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భం గా బదిలీలలో వెళ్లిన ఉపాధ్యాయులు నర్సింహులు, బాలరాజు, మారుతి ప్రసాద్ నీరజ ,లింగారెడ్డి, శ్రీ వేణి, రాములు, భవాని, ఆరీఫ్‌లను ఘనంగాసన్మానించి వీడ్కోలు పలికారు. అలాగే నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులు కరుణ, చంద్రశేఖర్‌రావు, రమేష్, లింగం, చంద్రకళ, నిర్మల, లలిత, విజయ్‌కుమార్, ఉపేందర్ రెడ్డి తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో భూపతి, నరేందర్, శేషుకుమార్,లక్ష్మీ ,ఉమాదేవి , తాహెరా జహాన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు

ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

బచ్చన్నపేట : మండలంలోని దబ్బగుంటపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులైన రత్నం మరియు రఘుమూర్తిలను తోటి ఉపాధ్యాయులు ,విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గొట్టె కనకయ్య ఉపాధ్యాయులు ప్రవీణ్, రజిత, పద్మలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ చేసిన డీఆర్‌ఓ

నవతెలంగాణ-తరిగొప్పుల



మండల కేంద్రంలోని కనిల కుంట్ల అంగన్‌వాడీ కేంద్రాన్ని డీపీఓ అనిల్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు రికార్డులను, ఆహారం పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న నాణ్యమైన పప్పులు, నూనెలు, గుడ్లు, బాలామృతం లబ్ధిదారులకు అందించాలన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో అవకతవకలకు తావులేకుండా ఉండే లా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఏపీఓ ఆలం, కార్యదర్శి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి ప్రాధాన్యత శూన్యం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



రూ.48.21లక్షల కోట్ల బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించిన నిధులు రూ.1.26 లక్షల కోట్లు మాత్రమేనని, గత సంవత్సరం బడ్జెట్ రూ.1.12 లక్షల కోట్లు కాగా ఈ సంవత్సరం కొంతమేర పెరిగినప్పటికీ ఇది మొత్తం బడ్జెట్‌లో 2.59 శాతం మాత్రమేనని టీపీటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ బుధవారం అన్నారు. ఈనిధులు ఏ మాత్రం విద్యాభివృద్ధికి సరిపోవని, బడ్జెట్ లో విద్యకు కనీసం 6 శాతం కేటాయిస్తేనే విద్యాసంస్థలకు మౌలిక వసతుల కల్పన ఉంటుందన్నారు.

మోహన్ మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన కరుడు కట్టిన కాంగ్రెస్ నాయకుడు గుగులోతు మోహన్ మతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు అన్నారు. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సి రెడ్డిల ఆదేశాల మేరకు మోహన్ కుటుంబాన్ని పరామర్శించి తగిన ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ బిసి,ఎస్టీ సెల్ అధ్యక్షులు కాడబోయిన గణేష్,భూక్యా సజ్జన్,మండల నాయకులు క్షాసారపు ధర్మారెడ్డి,బోనగిరి యాకస్వామి,తోటకూరి పాండు కష్ణ,పులిగిల్ల వెంకన్న,తదితరులున్నారు.

గొప్పగా ఎడిగినప్పుడే పుట్టిన గ్రామానికి కీర్తి ప్రతిష్టలు

- హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ జవ్వాజి సురేష్

నవతెలంగాణ-హసన్‌పర్తి



విద్యార్థులుకష్టపడి చదివిగొప్పగా ఎదిగిప్పుడే పుట్టిన గ్రామానికి, తల్లిదం డ్రులకు, గురువులకు కీర్తి ప్రతిష్టలు దక్కుతాయని హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ జవ్వాజి సురేష్ అన్నారు. హసన్‌పర్తి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మేకల వంశ వేదిక ఆధ్వర్యంలో మేకల వంశస్థులు విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. మేకల యుగేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చాడ సుదర్శన్ రెడ్డి, కార్పొరేటర్ గురుమూర్తి శివకు మార్, పాపిశెట్టి శ్రీధర్, కనిపర్తి కిరణ్, మారం తిరుపతి, మేకలవారి వంశ వేదిక ప్రతినిధులు హరిశంకర్, ఆనంద్, రమేష్, శోభన్, రాజేందర్, సిద్దార్థ, సురేష్, కన్నయ్య కమిటీ సభ్యులు తిరుపతి,వేణు, కమలాకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విధులకు గైర్హాజరైన ఉపాధ్యాయురాలి సస్పెన్షన్

నవతెలంగాణ-జనగామ



క్రాంతి అనుమతులు లేకుండా పాఠశాల విధులకు డుమ్మా కొట్టిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలును జిల్లా కలెక్టర్ రిజ్వానా బాషా షేక్ సస్పెండ్ చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ లింగాల ఘనపూర్ వనపర్తి గ్రామంలో నర్సరీతో పాటు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలోని ఎస్సీకాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో హాజరు పట్టికను పరిశీలించారు. ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు ఎ.శ్రీదేవి ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యారు. ఈ విషయంపై విచారించగా గత మూడు నెలలుగా పాఠశాలకు సక్రమంగా రావడం లేదని తెలిసింది. దీంతో ఆగ్రహించిన కలెక్టర్ సదరు ఉపాధ్యాయురాలను వెంటనే సస్పెండ్ చేయాల్సిందిగా డిఈఓ రామును ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు.

పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ-లింగాలఘనపురం

పాఠశాలలో విద్యార్థులకు శుచిరుచికరమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ నిర్వహకులను ఆదేశించారు. బుధవారం మండలం లోని వనపర్తి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, అమ్మ ఆదర్శ పాఠశాల , అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం ఆహారం నాణ్యతను పరిశీలించి, వంటగది సందర్శించారు. పోషకాలతో ఉన్న ఆహారం శుచిరుచికరమైన అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఎత్తు, బరువు కొలతల రికార్డులను పరిశీలించారు. గర్భిణీ, బాలింతలు స్త్రీ లకు పౌష్టిక ఆహారం అందించాలని, ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలోఅభివృద్ధి పనులను పరిశీలించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. గ్రామంలోని బోయినపల్లి రేణుక, నితిన్‌రావు మూడు సంవత్సరాలు తోట, కోడె రాములు ఆరు నెలల పామ ఆయిల్ తోటలను సందర్శించి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా ? అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు దీర్ఘకాలిక పంటకాబట్టి ఏమి ఇబ్బందు లు లేవని కలెక్టర్ వివరించారు. ఈ సంవత్సరం జిల్లా మూడు వేల ఎకరాల సాగు కోసం లక్ష్యాన్ని నిర్దేశించారని ప్రస్తుతం 440ఎకరాల సాగువిస్తీర్ణం జరిగింది.

ఫామ్ ఆయిల్ రైతులకు సాగుకోసం డ్రిప్, ఆర్థిక సహాయం మొక్కలు కు 80-100 శాతం రాయితీ అందిస్తుందని రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. వీరివెంట డిఈఓరాములు, డిపిఓ వినోద్‌కుమార్, ఉద్యానవన శాఖ జిల్లాఅధికారి లత, డీడబ్ల్యూఓ జయంతి, తహశీల్దార్ వినయలత, అధికారులు తదితరులు ఉన్నారు.



ఏపీజీవీబీ బ్యాంకును సందర్శించిన కలెక్టర్

దేవరుప్పుల : మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో గల ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో సాంకేతిక లోపంతో రెండు రోజులుగా రైతులు ఇబ్బంది పడుతుండంతో బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సందర్శించారు.ఇటీవల వచ్చిన రైతు రుణమాఫీ పథకం ద్వారా బ్యాంకులో టెక్నికల్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.బ్యాంక్ మేనేజర్ కత్తి శ్రీనివాస్ ను కలెక్టర్ వివరణ కోరగా వెంటనే ఆ సమస్యలను పరిష్కారం చేస్తామని కలెక్టర్ కు తెలిపారు.

గ్యాస్ రీ ఫిల్లింగ్‌లకు పాల్పడితే చర్యలు తప్పవు





- కొడకండ్ల సబ్ డివిజన్ సివిల్ సప్లై డిటి దేవా నాయక్
- రీ ఫిల్లింగ్ కేంద్రాలపై సివిల్ సప్లై అధికారుల దాడులు
- 'నవతెలంగాణ' కథనానికి స్పందన

నవతెలంగాణ-పాలకుర్తి

గ్యాస్ రీఫిలింగ్‌లకు పాల్పడితే చర్యలు తప్పవని కొడకండ్ల సబ్ డివిజన్ సివిల్ సప్లై డిటి గుగులోతు దేవానాయక్ హెచ్చరించారు. 'ఉజ్వల పాయింట్ పేరుతో గ్యాస్ ఏజెన్సీల దందా' శీర్షికన బుధవారం 'నవ తెలంగాణ'లో ప్రచురితమైన కథనాన్ని స్పందించిన సివిల్ సప్లై జిల్లా అధికారిని మేఘవత్ రోజా రాణి ఆదేశాల మేరకు పాలకుర్తి సబ్ డివిజన్ సివిల్ సప్లై డీటెయిల్ దేవానాయక్ రీ ఫీల్లింగ్ కేంద్రాలపై దాడులు దాడులు నిర్వహించి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సివిల్‌సప్లై డ్యూటీ దేవా నాయక్ మాట్లాడుతూ గ్యాస్ రీఫిల్లింగ్‌కు పాల్పడుతున్న నిర్వాహకుడి పకేసు నమోదుచేసి రీఫీల్లింగ్‌కు ఉపయోగించే పరికరాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గ్యాస్ రీఫిల్లింగ్‌చేసేత ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. గ్యాస్ రీఫిలింగ్ కు ఎలాంటి అనుమతులు లేవని, చట్టవ్యతిరేకంగా నిబంధనలను ఉల్లంఘిస్తూ రీ ఫీల్లింగ్ పాల్పడుతున్నారని తెలిపారు. రీ ఫీలింగ్ పేరుతో అక్రమంగా గ్యాస్ దందా చేస్తున్న వ్యాపారస్తులకు కొడకండ్ల, రఘునాథ్‌పల్లి, తొర్రూరు, జఫర్‌గడ్ మండలాల్లోని గ్యాస్ ఏజెన్సీల డీలర్లు సహకరిస్తున్నారని, ఒక్కొక్క గ్యాస్ ఏజెన్సీకి చెందిన డీలర్లు రీఫిలింగ్ నిర్వహిస్తున్న వ్యక్తులకు 10సిలిండర్ల చొప్పున అందిస్తున్నారని తెలిపారు. రీ ఫిల్లింగ్ లక పాల్పడే వారికి గ్యాస్ ఏజెన్సీ డీలర్లను పంపిణీ చేస్తే గ్యాస్ ఏజెన్సీలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతులు లేని రీఫిల్లింగ్ వల్ల ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని, ఎలాంటి రీ ఫిల్లింలకు పాల్పడినా సహించేది లేదని, చట్టపరంగా చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని స్పష్టంచేశారు.

'నవతెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి స్పందించి రీఫిల్లింగ్‌కు పాల్పడుచున్న నిర్వాహకుడిపై కేసునమోదు చేశామని సివిల్ సప్లై జిల్లా అధికారిని మేఘావత్ రోజా రాణి తెలిపారు.

పుట్టగొడుగుల్లా రీఫిల్లింగ్ కేంద్రాలు ....

రీ ఫిల్లింగ్ కేంద్రాలకు గ్యాస్ ఏజెన్సీల డీలర్లు గ్యాస్ సిలిండర్లను పదుల సంఖ్యలో అందించడంతో పాలకుర్తిలో గ్యాస్ రీఫిలింగ్ కేంద్రాలు పుట్టగొడుగుల పుట్టుకొచ్చాయి. పాలకుర్తిలో 10 రీ ఫిల్లింగ్ కేంద్రాలను నిర్వాహకులు యధేచ్ఛగా నిర్వహిస్తున్నారు. రీ ఫిల్లింగ్ కేంద్రాలకు ఎలాంటి అనుమతులు లేనప్పటికీ గుట్టుచప్పుడు కాకుండా గ్యాస్‌ఏజెన్సీ డీలర్లతో కుమ్మక్కై గ్యాస్ సిలిండర్లను భద్రపరుచుకుంటున్నా రు. పాలకుర్తికి బతుకుదెరువు కోసం ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన పేదల వద్ద నుండి రీఫిలింగ్ పేరుతో రూ.500 నుండి రూ.1000లు రీఫిలింగ్ నిర్వాహకులు యధేచ్ఛగా వసూలు చేస్తున్నారు.

రీ ఫీలింగ్ కేంద్రాలపై దాడులు నిర్వహించి సివిల్ సప్లై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పోలీస్‌స్టేషన్ కూత వేటు దూరంలో గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రం నిర్వహిస్తున్నప్పటికీ పోలీసు శాఖ పట్టించుకోవడం లేదన విమర్శలు బలంగా ఉన్నాయి. రీ ఫిల్లింగ్‌తో ప్రాణ నష్టం జరిగే ప్రమాదాలు ఉన్నాయని, రీ ఫిల్లింగ్ కేంద్రాలను కట్టడి చేసేందుకు చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

మామూళ్ల మత్తులో అగ్నిమాపక శాఖ అధికారులు ....

అక్రమంగా గ్యాస్ రీఫిల్లింగ్ చేస్తున్న నిర్వాహకులపై చర్యలు తీసుకోవాల్సిన అగ్నిమాపకశాఖ అధికారులుదళారీలతో యధేచ్ఛగా మామూళ్ల వసూళ్లకు పాల్పడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. జన సంచారంలో గ్యాస్ రీఫిల్లింగ్ కేంద్రాలు నిర్వహిస్తున్నప్పటికీ నివారించాల్సిన అగ్నిమాపకశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ మామూళ్లకు యదేచ్ఛగా పాల్పడుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. రీ ఫిల్లింగ్‌కు పాల్పడుతున్ననిర్వాకుడిని మధ్యవర్తిగా ఉపయోగించుకొని మామూళ్ల మత్తులోమునిగారని ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. కంచెచేను మేసిన చందంగా అగ్నిమాపక అధికారుల వ్యవహారం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రాణనష్టం కన్నా మామూళ్లే పరమావధిగా అగ్నిమాపక శాఖ అధికారులు పనిచేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అలాంటి అధికారులపై అగ్నిమాపక శాఖ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కుక్కల బెడద నుండి ప్రజలకు రక్షణ కల్పించాలి

- పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దష్టి పెట్టాలి
- సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు చర్యలు
- డిఆర్‌డిఓ పిడి, మండల ప్రత్యేక అధికారి మొగులప్ప

నవతెలంగాణ-పాలకుర్తి

కుక్కల బెడద నుండి ప్రజలకు రక్షణ కల్పించేందుకు చర్యలు చేపట్టాలని డిఆర్డిఓ పిడి, మండల ప్రత్యేక అధికారి మొగులప్ప అధికారులను ఆదేశించారు. బుధవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో రాములు అధ్యక్షతన గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొగులప్ప మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. కుక్కల నుండి రక్షణ కల్పించేందుకు ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యం చేయాలని సూచిం చారు. సీజనల్ వ్యాధులను నివారించేందుకు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ప్రతి బుధవారం అంగన్వాడి కేంద్రాలను, ప్రతి గురువారం ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేసి సమస్యలను గుర్తించాలని ఆదేశించారు.



ప్రతి మంగళవారం, ప్రతీ శుక్రవారం డ్రై డే నిర్వహించాలని ఆదేశించారు. ఉపాధి హామీలు నాటిన మొక్కలన్నింటిని సంరక్షించాలని ఆదేశించారు. ఈనెల 31 వరకు గ్రామాల్లో మొక్కలను నాటి టార్గెట్‌ను పూర్తి చేయాలని సూచించారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా పాలకుర్తిలో చెట్ల మొక్కను నాటారు. గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ రవికుమార్, ఏపీవో అంబాల మంజుల, ఏపీఎం పిట్టల నరేందర్ తోపాటు గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది, ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలతో వచ్చే సంతృప్తి వెలకట్టలేనిది

జిల్లా 320ఎఫ్ మొదటి ఉప గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్‌ఆర్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



సమాజంలో ఆపన్నహస్తం కోసం ఎదురు చూసే వారిని ఆదు కునేందుకు చేపట్టే సేవా కార్యకమాలతోవచ్చే సంతృప్తి వెలకట్టలేనిదని లయన్స్ క్లబ్ జిల్లా 320ఎఫ్ మొదటి ఉప గవర్నర్ డాక్టర్ చం(45టదశేఖర్ ఆర్య అన్నారు. గ్లోరీ ఫంక్షన్‌హాల్‌లో మిలీనియం క్లబ్ అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ బాబు అధ్యక్షతన జరిగిన లయన్స్ క్లబ్ జనగామ మిలీని యం 23వ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో అయన ముఖ్య అతిథిగా పా ల్గొని ప్రసంగించారు. నూతన కార్యవర్గ అధ్యక్షునిగా గాదె నర్సింహులు, కార్య దర్శి వెర్రి వేణుగోపాల్‌రెడ్డి, కోశాధికారిగా బండ బిక్షపతి, ఇతర కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ సమాజంలో వున్న పేదరికాన్ని రూపుమాపడానికి లయన్స్ స భ్యులు అందరు చేయూతనివ్వాలని కోరారు. జిల్లా రెండవ ఉపగవెర్నర్ లయ న్ నరహరి సుధాకర్‌రెడ్డి, పూర్వ గవర్నర్ కన్నా పరశురాములు మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. క్లబ్‌జిల్లా సేవకార్యకమాల్లో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం చైర్మెన్ గా ఏనుగు నర్సి రెడ్డి, ప్రోగ్రాం కో చైర్మన్‌గా దాసరి సుమన్ వ్యవహరించారు.

ఈ కార్యకమంలో రీజియన్ చైర్మన్ చందుపట్ల రవీందర్‌రెడ్డి,జోన్ చైర్మన్ రంగరాజు ప్రవీణ్‌కుమార్, పూర్వ రీజియన్ ఛైర్మన్‌లు కకుర్రెముల యాదగిరి, శ్రీరామ్ శ్రీనివాస్, దోర్నాల వెంకటేశ్వర్లు, క్లబ్ ప్రతినిదులు కర్రే కష్ణ, కడకంచి మధు, ఎం.అశోక్, గండమల్ల బిక్షపతి, కర్రే శ్రీనివాస్, యాట వెంకటేశ్వర్లు, మిణుకూరి మహేందర్ రెడ్డి, బైరు వెంకటేశ్వర్లు, ఏలికట్టె నరేందర్ , జిల్లా శ్రీనివాస్, ఎం.పూర్ణచందర్, కోడం శ్రీనివాస్, బొంతపల్లి నాగరాజు, కామిని ప్రసాద్, కిషోర్, గట్టు దామోదర్, లయన్ లేడీస్ తదితరులు పాల్గొన్నారు.

అనుబంధ సంఘాల సంస్థగత నిర్మాణం చేపట్టాలి

ఎంఎస్‌పీ జనగామ జిల్లా అధ్యక్షుడు కిషోర్

నవతెలంగాణ-జనగామ



ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సంస్థగత నిర్మాణం చేపట్టి ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు గద్దల కిషోర్ పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ఓంసాయి గార్డెన్‌లో పైస రాజశేఖర్ అధ్యక్షతన జిల్లాలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్, వీహెచ్‌పిఎస్, అనుబంధ సంఘాల కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో గద్దల కిషోర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలను బలోపేతం చేసేందుకు సంస్థాగత నిర్మాణం చేపట్టాలన్నారు. గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ గద్దెలు నిర్మించి జెండాల ఆవిష్కరించాలన్నారు. వర్గీకరణ పోరాటంలో అమరులకు నివాళులర్పించడం అంటే ఎస్సీ వర్గీకరణ సాధించడమే అన్నారు. అందుకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎంఎస్ఎఫ్, వీహెచ్ పిఎస్, అనుబంధ సంఘాల నాయకులు సందేన రవీందర్ మాదిగ, జేరిపోతుల సుధాకర్, తాళ్లపల్లి కుమార్ మాదిగ, గడ్డం సోమరాజు, చుంచురాజుమాదిగ, కొడదేటి కుమార్ మాదిగ, మచ్చ అబ్బయ్య మాదిగ, గువ్వల రవి మాదిగ, అల్వాల నర్సింగరావు మాదిగ, దర్శనాల రవి, గందమల్ల ఉదయ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలకేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కారుపోతుల యాదగిరికి గత వారం రోజుల క్రితం యాక్సిడెంట్ జరిగి తన ఎడమకాలు విరిగి శస్త్ర చికిత్స అనంతరం తన ఇంటివద్దనే చికిత్స తీసుకుంటుండగా బుధవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు యాదగిరి ఇంటికి వెళ్ళి ఆయనను పరామర్శించారు .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాంరెడ్డి,మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్,మండల ప్రధాన కార్యదర్శి చింత రవి,మండల నాయకులు జోగు సోమనర్శయ్య,ఏల సోమ సుందర్,కారుపోతుల భిక్షపతి,తోటకూరి కిష్టయ్య,బానోత్ నవీన్,యాదగిరి, తిరుమలేశ్,తదితరులున్నారు.

మహిళా సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం : ఎర్రబెల్లి

పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు పంపిణీ

నవతెలంగాణ-జనగామ



రాష్ట్రంలో మహిళా సంక్షేమం కోసం మొదట ఆలో చించింది టిఆర్ఎస్ ప్రభుత్వమేనని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బీ ఆర్ ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జన్మదినం సందర్భంగా బుధవారం రఘునాథ్‌పల్లి మండ లం నిడిగొండలోని సత్యసాయి ఫంక్షన్‌హాల్‌లో కేక్‌కట్ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా మహిళలకు 1000 కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ మహిళల గురించి ఆలోచించి పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రులు ఇద్దరే ఇద్దరు ఒకరు ఎన్టీఆర్, మరొకరు కేసీఆర్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు రాజకీయాల్లో రాణించాలన్నారు. మహిళల ద్వారానే సమాజంలో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే టి రాజయ్య, బీఆర్ఎస్ నాయకులు చిట్ల జయశ్రీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు









నవతెలంగాణ-లింగాలఘనపురం

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు 48వ జన్మదిన వేడుకలు మండలంలోని నెల్లుట్లలో నల్ల రాహుల్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీపీ చిట్ల జయశ్రీ, రాష్ట్ర నాయకులు చిట్ల ఉపేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోనల్ల మైసయ్య, నల్ల లక్ష్మయ్య, వంగ సతీష్, లింగమూర్తి, రావుల మల్లికార్జున్, నల్ల స్వామి, సుధాకర్, నల్ల కుమార్, ఎద్దునూరి నరేష్, దీకొండ నరేష్, శివరాత్రి సిద్దులు, గణేష్, నరేష్, అ జాం, రియాజ్, అంజాద్, అక్బర్, ఇమ్రాన్, గొంగళ్ల రాజు, నల్ల విజయ్, దశరథ, దేవం ప్రశాంత్, చిటూరి అమృత్, లక్ష్మణ్, అనిల్, శివ కరుణాకర్, సాయి పాల్గొన్నారు .

స్టేషన్‌ఘన్‌పూర్ : సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ 48వ జన్మదినం సందర్భంగా బుధవారం అంబేద్కర్ సెంటర్ వద్ద మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసిన అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆకుల కుమార్, మహేందర్ రెడ్డి, ఇనుగాల నర్సింహరెడ్డి, మాజీ సర్పంచ్ సురేష్, ఏఎంసి మాజీ వైస్‌చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆగారెడ్డి కవిత, నాగపురి పావని, పొన్నం రంజిత్, మైబు పాషా, ప్రసాద్ బాబు, చిరంజీవి, గుండె మల్లేష్, గాదెరాజు, జైపాల్ నాయక్, పాల్గొన్నారు.

చిల్పూర్ మండలం చిన్నపెండ్యాలగ్రామంలో గ్రంథాలయ సంస్థల మాజీ చైర్మన్ ఎడవెల్లి క్రిష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల ఇంచార్జీ జనగామ యాదగిరి ఆధ్వర్యంలో బుధవారం మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో బత్తుల రాజన్‌బాబు, తాళ్లపల్లి జగన్నాథం, మంతెన రాజు, తాళ్ల పల్లి క్రాంతికుమార్, గుంపుల రవీందర్ రెడ్డి, బోగం రాజేంద ర్, వెన్నం మాదవరెడ్డి, నిరంజన్ రెడ్డి, రాజి రెడ్డి, శాగ వెంకటేశ్వర్లు, గడ్డం మహేం దర్, సుగ్రీవ చారి, ఆటో యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : మండల కేంద్రంలో రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్లా పూర్ణచందర్,మహమ్మద్ షబ్బీర్ , కర్నాల వేణుగోపాల్ , పందిపల్లి సిద్దిరాంరెడ్డి , ఈదులకంటి ప్రతాపరెడ్డి , బచ్చన్నపేట మండల సోషల్ మీడియా కన్వీనర్ పడిగల కరుణాకర్ రెడ్డి , బొమ్మెన సందీప్ గౌడ్ , ఎండి జావిద్ , బోడిగం గోవర్ధన్ రెడ్డి ,కవ్వం కర్ణకర్ రెడ్డి , ఎండి కైసర్ పాల్గొన్నారు.

దేవరుప్పుల : మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు బుధవారం కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, బస్వ మల్లేశ్,చింత రవి, రాంసింగ్, కొల్లూరి సోమయ్య,జోగు సోమనర్శయ్య,ఏల సోమ సుందర్, కొత్త జెలెందర్ రెడ్డి, బానోత్ నవీన్,సుడుగెల హనుమంతు,కోతి ప్రవీణ్,తాళ్లపెల్లి మహేష్,కుతాటి నర్సింహులు, కారు పోతుల భిక్షపతి,అనంతోజు కష్ణమూర్తి,గండిపెల్లి యాకయ్య,దుబ్బాక రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'డబుల్' ఇండ్లను అధికారుల పరిశీలన



నవతెలంగాణ-పెద్దవంగర

మండల పరిధిలోని టిక్యతండా, మోత్యతండా, పెద్దవంగర, ఉప్పెర గూడెం గ్రామంలోని డబుల్ బెడ్ రూం ఇండ్లను బుధవారం అధికారుల బృందం సందర్శించింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా గ్రామాల్లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం ఏ దశలో ఉన్నాయే అధికారులు పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీఓ వేణుమాధవ్, నీటిపారుదల శాఖ డీఈ పూర్ణచందర్, ఏఈ స్వాతి, ఏఈఈ లక్ష్మి పాల్గొన్నారు.

చిన్నగూడూరు : మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ కాంట్రాక్టర్‌తో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా నిర్మిత మవుతున్న 633 ఇండ్లకు గాను 463 ఇండ్లు పూర్తయినట్లు తెలిపారు. అదేవిధంగా చిన్న గూడూరు మండల కేంద్రంలో 91 ఇండ్లకు గాను 91 పూర్తయినట్లు తెలిపారు.

తులారం ప్రాజెక్టును కాంగ్రెస్ సందర్శన

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని గౌరారం గ్రామపంచాయతీ వినోబానగర్ సమీపంలోని తులారం ప్రాజెక్టును బుధవారం కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాలు పడుతున్నందున మత్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ మూల మధుకర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్, మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, నాయకులు రాసమల్ల నాగేశ్వరావు, తమ్మిశెట్టి వెంకటపతి, ఆవుల లింగయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



నవతెలంగాణ-బయ్యారం

మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ సహకారంతో బయ్యారానికి చెందిన జి ఉపేంద్రకు రూ. 35,500, జయంతికి రూ.12000, కొత్తగూడెంకు చెందిన బి విజయకు రూ. 45000, సాంబతండాకు చెందిన సందీప్ కుమార్‌కు రూ. 15000 మొత్తం రూ.1,07,500 విలువైన సీఎం ఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. బుధవారం మహబూబాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్ చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మెన్ గంగుల సత్యనా రాయణ, మాజీ ఎంపీటీసీ జరుపుల కవితశ్రీనివాస్, మాజీ సర్పంచ్ వాంకు డోత్ జగన్, యూత్ మండల అధ్యక్షులు, నాయకులు బానోత్ లక్ష్మణ్ నాయక్, బండమీది సంపత్, గణేష్, భూక్యా నరేష్, వీరబాబు, చంటి, ప్రసాద్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ ఎంపీడీఓగా పి విజయ



నవతెలంగాణ -మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ ఎంపీడీఓగా పి విజయ బుధవారం బాధ్యతలు స్వీకరించి విధుల్లో చేరారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలంలో పనిచేసిన విజయ, సాధారణ బదిలీల్లో భాగంగా మరిపెడ బాధ్యతలు తీసుకున్నారు. ఆమెకు మండల పంచాయతీ విస్తరణ అధికారి ధారావత్ సోమ్లనాయక్, కార్యాలయ సూపరింటెండెంట్ నాగుల యాకూబ్, జూనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శుల యూనియన్ జిల్లా కన్వీనర్ దొంతు లెనిన్, కార్యదర్శులు రామోజీ, సోమేశ్వరి, ప్రణయ్, ఉమేష్, శ్రీనివాస్, ఆఫీసు సిబ్బంది ఉమా, మున్వర్, తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

మండల పంచాయతీ విస్తరణ అధికారిగా డి సోమ్లానాయక్

నవతెలంగాణ -మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పంచాయతీ విస్తరణ అధికారిగా ధారావత్ సోమ్లానాయక్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2002లో ఉమ్మడి మరిపెడ మం డలం చిన్నగూడూరు, జయ్యారం, గ్రామాల పంచాయతీ కార్యదర్శిగా పని చేశారు. అట్లాగే కొరివి మండలం నారాయణపురం, రాజోలు, బలపాల, గ్రా మాలలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించినట్లు పేర్కొన్నారు. పదోన్నతిపై నరసింహులపేట ఎంపీఓగా పనిచేసి సాధారణ బదిలీలలో భాగంగా మరిపెడ ఎంపీవోగా బాధ్యతలను స్వీకరించినట్లు ఆయన తెలిపారు. మరిపెడ ప్రజలు అధికారులు పంచాయతీ కార్యదర్శులు, పూర్తిస్థాయిలో సాహసహకారాలు అందించాలని ఆయన కోరారు.

తొర్రూర్ ఇన్‌చార్జి ఎంపీడీఓగా పూర్ణచందర్‌రెడ్డి


నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



తొర్రూరు ఇన్‌చార్జి ఎంపీడీఓగా యడమల పూర్ణచందర్‌రెడ్డిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. పూర్ణచందర్ రెడ్డికి మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు పంచాయతీ కార్యదర్శులు శుభాకాంక్షలు తెలిపారు. మండల అభివృద్ధికి కృషిచేస్తానని, అందరూ సహకరించాలని ఆయన కోరారు.

దామరవంచ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌గా హేమంత్‌నాయక్

నవతెలంగాణ-గూడూరు



దామరవంచ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపల్‌గా హేమంత్‌నాయక్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. కొత్తగూడ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎఫ్ఏసిగా బాధ్యతలు చేపట్టి పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

ప్యారడైజ్ సెంటర్ ప్రారంభం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండల కేంద్రంలోని వెంకటగిరి రోడ్డులో ప్యారడైజ్ బిర్యాని సెంటర్‌ను మాజీ సర్పంచ్ బట్టు శ్రీనివాస్ బుధవారం ప్రారంభిం చారు. బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి ఎండీ అయూబ్ ఖాన్,రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి షేక్ రషీద్, సహారా బ్యాంక్ మేనేజర్ బెజ్జం ప్రేమ్ కుమార్, వార్డు మెంబర్ బిర్రు వెంకన్నరేణికుంట్ల సుధాకర్,తోట సుధాకర్, అంగోత్ బాల, హనుమ, హమీద్ తదితరులు పాల్గొన్నారు.

కోర్టు కేసులో భూమి... పంచాయతీ అధికారుల అనుమతులు ఎలా?

- ధాన్యం ఆరబోసేందుకు వినియోగిస్తున్న
- దోనబండ భూమిని ఆక్రమించిన రియల్టర్
- దొనబండ భూమిని కాపాడాలని గ్రామస్తుల ఫిర్యాదులు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

గ్రామస్తులు ధాన్యం ఆరబోసేందుకు వినియోగిస్తున్న భూమిపై రియల్టర్ల కన్ను పడింది. గ్రామ పంచాయతీ అధికారుల అండతో రియల్టర్లు అక్రమ పట్టా చేసుకొని వెంచర్ ఏర్పాటు చేశారు. దానిపై గ్రామస్తులు కోర్టుకు వెళ్లగా కేసులో ఉన్న భూమికి పంచాయతీ కార్యదర్శి ఇంటి నిర్మాణాలకు అనుమతినిచ్చాడని ఫిర్యాదు చేయగా పంచాయతీ కార్యదర్శి బండారం బయటపడింది. వివరాల్లోకి వెళితే వెళికట్టే గ్రామంలో సర్వేనెంబర్ 119లో 5 ఎకరాల 10గుంటల భూమి కోర్టు వివాదంలో ఉంది. మండల పంచాయతీ అధికారులు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ గ్రామపంచాయతీ అనుమతులు ఇవ్వడంతో గ్రామస్తులు జిల్లా కలెక్టర్, పంచాయతీ అధికారులకు ఫిర్యాదులు చేశారు. దీంతో అనుమతులు నిలిపివేసి పంచాయతీ అధికారిని డీపీఓ కార్యాలయానికి సరెండర్ చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వెళికట్టే గ్రామంలో 5.10 విస్తీర్ణంలో దొనబండ ఉంది. గత కొన్ని సంవత్సరాలనుండి



గ్రామానికి చెందిన రైతులు మొక్కజొన్నలు కందులు, పెసర్లు, వరి ధాన్యం ఆరబోసుకోవడానికి వినియోగించుకుంటున్నారు. అలాగే ఈ భూమి మీద గత 20 సంవత్సరాల కంటే ముందే కంఠమహేశ్వర స్వామి గౌడ సంఘం వారు నిర్మించుకొని ఉన్నారు. ఈ దొనబండ భూమిని 2012 కంటే ముందు వనం వెంకటేశ్వరరావు తండ్రి గోపాలరావు వనం వెంకట లక్ష్మణరావు తండ్రి నరసింహారావు పేరు నుండి అదే పేరు తండ్రి పేరు వేరుగా ఉన్న వనం వెంకటేశ్వరరావు తండ్రి వనం లక్ష్మణరావు తండ్రి రామా రావు పేరు మీద అమ్మినట్లు, కబ్జాదారులు కొన్నట్లు తప్పుడు రికార్డులు సృష్టించారు. దొనబండ భూమిని బత్తుల కేతమ్మ భర్త యాకయ్య పేరుమీద రికార్డులు సృష్టించారు. దీంతో గ్రామస్తులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేయడంతో స్థానిక తాసిల్దార్‌ను విచారణ అధికారిగా పంపించి పూర్తి నివేదికను ప్రభుత్వానికి పంపించగా ఈ భూవివాదం కోర్టులో ఉంది. కాగా ఈనెల 4న పంచాయతీ అధికారి మల్లికార్జున్ బొల్లు లింగయ్య, బత్తుల కేతమ్మ, కోమల సంధ పేరు మీద గ్రామ పంచాయతీలో ఇంటి నిర్మాణానికి పర్మిషన్ ఇచ్చాడు. గ్రామస్తులు డీపీఓకు కలెక్టర్‌కు వినతిపత్రాలు ఇవ్వడంతో ఎంపీడీఓ, ఎంపీఓ పరిశీలించి కోర్టు కేసులు ఉన్న భూమికి అనుమతులు ఎలా ఇస్తారంటూ పంచాయతీ అధికారిని వివరణ కోరారు. స్పందించకపోవడంతో స్థానిక ఎంపీడీఓ జిల్లా పంచాయతీ అధికారికి సరెండర్ చేయడంతో పాటు శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేశారు.

దొనబండ భూమిని కాపాడాలి

వెళ్లికట్టే గ్రామంలోని దొనబండ భూమిని రియల్‌టర్లు కొంతమంది తప్పుడు రికార్డులు సృష్టించి గ్రామ అవసరాలకు ఉపయోగపడే భూమిని అన్యాక్రాంతం చేస్తున్నారు. దానిపై కబ్జాదారులు గ్రామస్తులు కోర్టుకు వెళ్లారు. కోర్టులో కేసు ఉండగా పంచాయతీ కార్యదర్శి ఇండ్ల నిర్మాణాలకు అనుమతి ఇచ్చారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో పంచాయతీ కార్యదర్శి డిప్యుటేషన్‌పై వచ్చి ఏమీ తెలియకుండానే అనుమతులు ఇచ్చారు. అనుమతులు రద్దుచేసి బాధ్యులపై చర్యలు తీసుకొని సదరు భూమిని గ్రామ అవసరాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలి.



– దీకొండ శ్రీనివాస్‌గౌడ్, వెళ్లికట్టే గ్రామవాసి

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌పై నిరసనల వెల్లువ

నవతెలంగాణ-గార్ల

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారని సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. కేంద్ర బడ్జెట్ ప్రతులను స్థానిక నెహ్రూ సెంటర్ లో బుధవారం సీపీఐ అధ్వర్యంలో దహనం చేసి అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. విభజన చట్టం లో పేర్కొన్న విధంగా బయ్యారంలో ఉక్కు కర్మాగారం, ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రధాని నరేంద్రమోడీ ఈ సారి కూడా మొండి చేయి చూపడం దారుణమని మండిపడ్డారు. తెలుగు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్‌కు అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తుంటే తెలంగాణ నుండి గెలిచిన ఎనిమిందిమంది ఎంపీలు చోద్యం చూస్తున్నారా అని ప్రశ్నించారు. కేంద్రం నుండి తెలంగాణకు పైసా నిధులు రాబట్టని బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మండల కార్యదర్శి, నాయకులు జంపాల వెంకన్న, పి. నరసింహారావు, భీముడు, రమేష్, భీమ్లా, పిచ్చయ్య నాగరాజు, యశ్వంత్ తదితరులు ఉన్నారు.

బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలి

కేంద్ర బడ్జెట్ 2024–25లో ఆంధ్ర రాష్ట్రానికి అదిరే ప్యాకేజీ ఇచ్చి తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపారని తెలంగాణ కు బడ్జెట్ తీసుక రాని బీజేపీ ఎంపీలు రాజీనామా చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధనియాకుల రామారావు డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణకు ఇచ్చిన హామీ లలో ఎలాంటి కేటాయింపులు లేవని గత పదేండ్లలో బీజేపీ, బీఆర్ ఎస్ లు రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని చెప్పారు. తెలంగాణకు రావాల్సిన బడ్జెట్‌ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.



తెలంగాణకు అన్యాయం : సీపీఐ

తొర్రూరు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హోమా భిక్షపతి అన్నారు. బుధవారం స్థానిక గాంధీ సెంటర్‌లో పార్టీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి బందు మహేందర్ తో కలిసి బడ్జెట్ పత్రాలను దహనం చేసి నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి అనేక హామీలు ఇచ్చిందన్నారు. విభజన హామీలు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమకు, ములుగులో గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. బీజేపీపై అన్ని రాజకీయ పార్టీలు పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో కేంద్ర బడ్జెట్ పై చర్చ జరిపి తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. మండల సహాయ కార్యదర్శి పెరబోయిన కిరణ్ కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గణపురం లక్ష్మణ్, వెంకన్న, యాకయ్య, చంద్రయ్య, వీరన్న, మల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ కేటాయించకుండా ప్రజలను కేంద్ర ప్రభుత్వం మోసం చేసిందని సీపీఐ మండల కార్యదర్శి చొ ప్పరి



శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తెలంగాణ అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తామని మోడీ చెప్పి నేటి బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. మోడీ విధానాలను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తగు బుద్ధి చెప్తారని అన్నారు. సీపీఐ నాయకులు దాసరి లింగస్వామి, దల్వాయి కిషన్ రావు, లైసెట్టి భాస్కర్, జన్ను రాజేందర్, జూకంటి రవి ,బండి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపిందని కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నవోదయ విద్యా సంస్థలు ఏర్పాటు వంటి వాటికి నిధులు ఇవ్వ లేదని, విభజన హామీల ఊసెత్తలేదన్నారు. 30 కోట్ల అసంఘటిత కార్మికులను, 80 కోట్ల సామాన్య ప్రజలను గాలికొదిలేసి 2047 కల్ల వికసిత భారత్ అని ప్రకటించడం మంటే ఇది ప్రైవేట్ శక్తులకు మాత్రమే అన్నట్లుందని పేర్కొన్నారు. 5 యేళ్లుగా ధర్నాలు చేసిన రైతులకు మద్దతు ధరలు ఎంత ఇస్తారో చెప్పకుండా మాటలకే పరిమితం చేసి తప్పించుకున్నారని ఎద్దేవా చేశారు.



తెలంగాణ ప్రగతికి పరితపించే శ్రామికుడు కేటీఆర్ : మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ ప్రగతి కోసం పరితపించే శ్రామికుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం కేటీఆర్ జన్మదిన సందర్భంగా తొర్రురు మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేటీఆర్ జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొని కేకు కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ నవ శకానికి దిక్సూచి, యూత్ ఐకాన్, డైనమిక్ లీడర్ కేటీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ, జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ శ్రేణులు, సోషల్ మీడియా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మహబూబాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ కుమారి అంగోత్ బిందు, సొసైటీ వైస్ చైర్మెన్ గంగుల సత్యనారాయణ, ఎంపీటీసీ జరుపుల కవితశ్రీనివాస్, మాజీ సర్పంచ్ వంకుడోత్ జగన్, మండల యూత్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, నాయకులు బండమీది సంపత్, గణేష్, భూక్యా నరేష్, వీరబాబు, చంటి, ప్రసాద్, సాగర్, తార చంద్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు : మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ గూడూరు మండల అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ. ఆరే వీరన్న, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బోడకిషన్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్‌యాదవ్ , మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండిరహీంపాషా, గూడూరు టౌన్ అధ్యక్షులు చీదురు వెంకన్న, టౌన్ మాజీ అధ్యక్షులు ఎదినూరు వెంకన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బోడ ఎల్లయ్య , టౌన్ యూత్ అధ్యక్షులు నూకల అశోక్ యాదవ్, మర్రి మిట్ట మాజీ ఉపసర్పంచ్ వల్లపు వరుణ్ నాగరాజ్, పోనుగోడు గ్రామ అధ్యక్షులు దామెర స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు పాల్గొని కేక్ కట్ చేసి సంబురాలు చేశారు. అనంతరం ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుక దాసుల రామచంద్రయ్య శర్మ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలో ఐటీ, పరిశ్రమల రంగాన్ని కేటీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, ప్రదీప్ రావు, ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, వేముల, రఘు, పుల్‌సింగ్, బాలు నాయక్, మొత్రిగాడుదుల శ్రీనివాస్, అనపురం రవి, ఎండీ షర్ఫోద్దీన్, చిలుక బిక్షపతి, కూతురు అనుదీప్, కూకట్ల యాకన్న తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు మండలంలోని చిన్ననాగరంలో బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. మాజీ కోఆప్షన్ సభ్యులు, మండల యూత్ నాయకులు వడపల్లి సందీప్, గ్రామ సోషల్ మీడియా ఇన్‌చార్జి బైరువినయ్ గౌడ్, బింగి శరత్ బాబు, బత్తిని మురళి, మునిగంటి రమేష్, చెడుపాక రమేష్, వడపల్లి సాయి, కురిమల ప్రణయ్ తదితరూలు పాల్గొన్నారు.



బిల్డింగ్ కార్మికులకు ఆర్థిక సహాయం అందించాలి

- సీఐటీయూ జిల్లా నాయకులు దుండి వీరన్న

నవతెలంగాణ- మరిపెడ

ఈ మధ్యకాలంలో బిల్డింగ్ నిర్మాణ పనులలో భాగంగా ప్రమాదానికి గురైన కార్మికులకు ఆర్థిక సహాయాన్ని అందించాలని సీఐటీయూ జిల్లా నాయకులు దుండి వీరన్న డిమాండ్ చేశారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం విస్తృత సమావేశం జరిగింది. వీరన్న పాల్గొని మాట్లాడుతూ భవన కార్మికులకు ప్రమాదంలో జారిపడి కాలు, చేయి, విరిగితే సంక్షేమ బోర్డు నుంచి వారికి పదిహేను వేల రూపాయలు ఇచ్చే సంక్షేమ పథకం ఉండేదన్నారు. ఇప్పుడు ఆ పథకం లేదని సంక్షేమ బోర్డు అధికార్లు చెప్పడం బాధాకరమన్నారు. బిల్డింగ్ వర్కర్ల సంక్షేమ స్కీమ్ తొలగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే తాత్కాలిత ఉపశమణాన్నిచ్చే స్కీముని అమలులోకి తేవాలని డిమాండ్ చేశారు. లేదంటే పోరాటానికి సిద్ధమవుతా మని హెచ్చరించారు. సంక్షేమ మండలి బోర్డులో ఇస్తున్న ఆర్థిక సహాయాలను పెంచుతూ స్కీముని మరింత అభివృద్ధి చేయాలన్నారు. సంక్షేమ మండలి బోర్డులో బ్రోకర్లుగా మారి కార్మికుల దగ్గర ఎక్కువ డబ్బులు తీసుకొని అర్హత లేని కార్డులు ఇస్తున్నారని ఆరోపించారు. సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు నందిపాటి వెంకన్న, సంఘం అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బండ వీరస్వామి, కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షులు ముత్తయ్య, ఎల్లయ్య రాములు, వెంకన్న, పాపయ్య, భిక్షం, సైదులు, ఎంకన్న, తదితరులు పాల్గొన్నారు.

'సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలి'

నవతెలంగాణ-తొర్రూరు

ఆర్టీసీ డ్రైవర్లు ప్రమాదాలు జరగకుండా సురక్షితంగా ప్రయాణికులను గమ్యస్థానానికి చేర్చాలని డిపో మేనేజర్ వి పద్మావతి అన్నారు. స్థానిక డిపోలో ఈనెల 24 నుండి 30 వరకు నిర్వహించే ప్రమాద రహిత వారోత్సవాల కార్యక్రమాన్ని పెద్దవంగర ఎస్సై జి ఉపేందర్ తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఎంఎఫ్ పి విజయ్‌కుమార్, ట్రాఫిక్ సూపరింటెండెంట్ జి రజిత, ఎం మల్లయ్య, సిబ్బంది ఆర్ఎస్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ మహబూబ్ రెడ్డి, ఏఎంఎఫ్ సమద్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ నిధులు వెంటనే బదిలీ చేయాలి

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



రైతు రుణమాఫీ నిధులు వెంటనే బదిలీ చేసి వారి సేవింగ్ అకౌంట్‌లో జమచేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో బ్యాంకర్లు, వ్యవసాయ, సహకార శాఖ అధికారులతో రైతు రుణమాఫీ పథకం అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 27,652 మంది రైతు కుటుంబాలకు, రూ.156కోట్ల2లక్షల60వేల రైతు రుణమాఫీ నిధులు మంజూరయ్యాయని, నిన్నటి వరకు 3316మంది రైతు కుటుంబాలకు రూ.20కోట్ల39లక్షల72వేలు రైతుల సేవింగ్ అకౌంట్ లో జమైనట్లు చెప్పారు. సాంకేతిక సమస్యలు ఉంటే సంబంధిత అధికారులు తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. డిసిసిబి (సహకార) సంఘాలు ఖమ్మం, వరంగల్ అధికారులు వారి బ్రాంచుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసి రైతులకు రుణమాఫీ నిధులు మంజూరు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, డీసీఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయశాఖ అధికారి కె అభిమన్యుడు, లీడ్ బ్యాంక్ డిస్టిక్ మేనేజర్ మూర్తి, వ్యవసాయ సహకార, శాఖ అధికారులు, బ్యాంకర్లు తదితరులు ఉన్నారు.

పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

మున్సిపల్ చైర్మెన్ రామచంద్రయ్య, కమిషనర్ శాంతికుమార్

నవతెలంగాణ-తొర్రూరు

ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిశుభ్రతతోనే వ్యాధులను నివారించవచ్చని మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, కమిషనర్ శాంతికుమార్ అన్నారు. బుధవారం సీజనల్ వ్యాధులపై నిర్వహించిన అవగాహనా సదస్సులో వారు మాట్లాడారు. ఇప్పటికే ప్రతి వార్డులో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టినట్టు చెప్పారు. ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. మున్సిపాలిటీ సిబ్బంది, స్వచ్ఛ వాలంటీర్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కుక్కల నివారణకు బ్లూ క్రాస్ వారితో సమావేశం నిర్వహించి సలహాలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, గజా నందు, గుగులోత్ శంకర్, సునీత జై సింగ్, పేర్ల యమునా జంపా, మున్సిపల్ ఏఈ రంజిత్, మెడికల్ ఆఫీసర్ జ్వలిత, సీడీపీఓ మంజుల, మేనేజర్ కట్టస్వామి, హెల్త్ అసిస్టెంట్ రాజు, డీఎం సి విజయ, వార్డ్ ఆఫీసర్లు, ఆర్పీలు, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన ఎస్సై తిరుపతి

నవతెలంగాణ-బయ్యారం



మండల నూతన ఎస్సై తిరుపతి బుధవారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్‌ను మర్యాదపూర్వకముగా కలిశారు. 2020 బ్యాచ్‌కు చెందిన ఎస్ఐ తిరుపతి గతంలో కేసముద్రం, డోర్నకల్ ఎస్ఐగా విధులు నిర్వహించి బయ్యారం ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
గురువారం జులై 25, 2024 www.navatelangana.com

భారీగా రేషన్ బియ్యం స్వాధీనం

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో సాయిరాం బిన్నీ రైస్ మిల్లుపై ఎన్ఫోర్స్మెంట్ అధికారులు, ట్రాన్స్పోర్ట్ ఏసీపీ మధుసూదన్, ఇన్స్పెక్టర్ రాజు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 350 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్టు పోలీసులు తెలిపారు. పక్కా సమాచారం మేరకు ఉప్పరపల్లి శివారులో గల సాయిరాం బిన్నీ రైస్ మిల్లులో పీడీఎస్ బియ్యం భారీగా నిల్వ ఉన్నాయనే సమాచారం మేరకు వెళ్లి తనిఖీలు 350క్వింటాళ్లు ఉన్నాయని, ఆ బియ్యాన్ని మిల్లు యజమాని అక్రమంగా రీసైకిలింగ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ బియ్యం విలువ



సుమారు రూ.9లక్షలు ఉంటుందని, రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగించినట్టు తెలిపారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ములుగు

బీఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రి కేటీ రామారావు జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ములుగు జడ్పీ ఛైర్పర్సన్ బడే నాగజ్యోతి, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌లు హాజరై కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు సంబురాలు ఘనంగా నిర్వహించి కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చెన్న విజయ్, ఎంపీటీసీ లు పోరిక విజయ్‌రామ్ నాయక్, రమేష్‌రెడ్డి వేల్పూరి సత్య నారాయణరావు, భూక్యా జంపన్న, బుల్లెట్ ఓదెలు, గడ్డమిది భాస్కర్, కాసిం, కోకిల మహేష్, ఐలన్న, మెరుగు సంతోష్, నగేష్, సురేందర్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



తాడ్వాయి : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీశాఖ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపు కున్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దండల మల్లయ్య, బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు, నూశెట్టి రమేష్, మాజీ సర్పంచులు పుల్లూరి గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతి పనులపై సమీక్ష

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల ప్రత్యేక అధికారి, ఏడీఏ సురేష్‌కుమార్ అధ్యక్షతన పల్లె ప్రగతి(పారిశుధ్యం, తాగు నీరు, విద్యుత్ దీపాలు, మొక్కలు నాటుట) పనులపై సమీక్షా సమావేశం నిర్వ హించారు. కార్యక్రమంలో ఎంపీ డీవో వెంకట రమణ, తహసీల్దార్ విజయ్‌సాగర్, ఎంపీఓ ధనలక్ష్మి, వెట ర్నరీ అసిస్టెంట్ సర్జన్ రాజేందర్, డిప్యూటీ తహసీల్దార్ వినయేందర్‌రెడ్డి, ఏపీఓ నాగేశ్వర్ పాల్గొన్నారు.



మోటార్ మెకానిక్‌ల సంఘం కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట పట్టణంలో బుధవారం మోటర్ మెకానిక్‌ల అత్యవసర సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీకి అధ్యక్షునిగా రాజీడి వాసుదేవరెడ్డి, ఉపాధ్యక్షుడిగా రాము, కోశాధికారిగా కోమల గిరి, సభ్యులు రాకేష్, సంపత్, అనిల్, ఎల్లగౌడ్, తిరుపతి, బిక్షపతి, ప్రశాంత్‌లు ఎనుకున్నారు.



వంగరి కాంతమ్మకు పలువురి నివాళులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన ప్రముఖ వ్యాపారి వంగరి రవి తల్లి వంగరి కాంతమ్మ బుధవారం అనారోగ్యంతో మతి చెందగా పలువురు వ్యాపారస్తులు, వివిధ పార్టీల నాయకులు కాంతమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాశిబుగ్గ వర్తక సంఘం ప్రతినిధులు, కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, ఓని స్వర్ణలత భాస్కర్ మాజీ కౌన్సిలర్ ధూపం సంపత్, బిజెపి రాష్ట్ర నాయకుడు సముద్రాల పరమేశ్వర్, తదితరులు కాంతమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వంగరి రవిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో గుల్లపల్లి రాజకుమార్, వంగరి రాంప్రసాద్, ఓరుగంటి కొమరయ్య, మార్త ఆంజనేయులు, సాంబారి ప్రభాకర్,, గోషికొండ సుధాకర్, వేముల నాగరాజు, తోట బాలరాజు, సంతోష్, రవీందర్, రంజిత్, బాబు, కాశీబుగ్గ దేవాలయ, పరపతి సంఘల ప్రతినిధులు, కాశిబుగ్గ మిత్ర బందం పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలతో భవిష్యత్ బుగ్గిపాలు

విద్యార్థులకు పోలీసుల అవగాహన

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలతో విద్యార్థుల భవిష్యత్తు బుగ్గి పాలవుతుందని స్థానిక సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్లు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో బుధ వారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, యువత మత్తు పదార్థాలు నివారించడంలో ముందుండా లన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల యువత జీవితం అంధ కారంలోకి వెళ్లడమే కాక వారి కుటుంబాలతో పాటు సమాజం కూడా ప్రమాదంలో పడుతుంద న్నారు. డ్రగ్స్



వాడకం వల్ల యువత మెదడు చురుకుదనాన్ని కోల్పోయి శరీరంలోని అవయవాలన్నీ చెడి పోతాయన్నారు. డ్రగ్స్ వాడినా, విక్రయించినా, కొనుగోలు చేసినా వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆకతాయిలపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని ఉప్పరపల్లిలోని పల్లె దవఖానా కిటికీల అద్దాలను ధ్వంసం చేసిన ఆకతాయిలపై వెంటనే కఠిన తీసుకోవాలని కలం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండీ బాషామియా, పరికి మధూకర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆస్పత్రిని సందర్శించి మాట్లాడారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడుకోవడంలో ప్రతి పౌరుని బాధ్యత ఉండాలని, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. గ్రామంలో యువత మద్యపానానికి అలవాటు పడి అల్లరి చిల్లరగా తిరుగుతున్నారని, వారిపై పోలీసు నిఘా



మరింత పెంచాలని కోరారు. కార్యక్రమంలో కలామ్స ఫౌండేషన్ అడ్వైజర్ ఉడుగల రాజు, ఉపాధ్యక్షులు పోగుల అశోక్, గుల్లపల్లి స్వామి, కుక్కల రాజు, రెడ్డబోయిన ఓదేలు పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీ రామారావు జన్మదిన వేడుకలను బుధవారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 18, 24, 27, 32, 33, 34, 37, 38, 40, 41, 42 తదితర డివిజన్ లలో జరిగిన కేటీఆర్ జన్మదిన వేడుకలలో వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. వరంగల్ తూర్పు లోని ఆయుర్వేదిక్ హాస్పిటల్, ఎంజీఎం హాస్పిటల్‌లో జరిగిన కేటీఆర్ జన్మదిన వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే నరేందర్ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, భోగి సువర్ణ సురేష్, మరుపల్లి రవి, పల్లం పద్మా రవి మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్ నాయకులు దాచేపల్లి సీతారాం,, టి రమేష్ బాబు, గోరంటాల మనోహర్, సోను, సురేష్, పొగాకు సందీప్, మోడెం ప్రవీణ్, పూజారి విజయ్, రాధారపు రమేష పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు జితేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి సొసైటీ ఛైర్మన్ మనోజ్‌కుమార్, కల్లెడ మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, రాయ పురం రమేష్, మాజీ సర్పంచ్‌లు ఆమడగాని రాజు యాదవ్, బానోతు వెంకన్న నాయక్, మాజీ ఎంపీటీసీ రమేష్ పాల్గొన్నారు.

వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ఎలెందర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో విద్య రంగానికి అధిక నిధులు కేటాయించాలని ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ (ఏఐఎస్బి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్లో విద్యారంగానికి అధిక ప్రాధాన్య ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయకుండా రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి 30శాతంపై చిలుకు నిధులు కేటాయిస్తే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు, సంక్షేమ హాస్టళ్ల పరిస్థితులు మెరుగు పడుతాయన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ.7వేల కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలకు నిధులు కేటాయించాలన్నారు.

నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

నవతెలంగాణ-ములుగు

గురువారం (నేడు) డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వరంగల్ 2 డిపో మేనేజర్ వి జ్యోత్స్న బుధవారం తెలిపారు. నేడు ఉదయం 11గంటల నుండి 12 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని ఆమె తెలిపారు. వరంగల్ 2డిపో పరిధిలోని ములుగు జిల్లా ప్రయాణికులు తమ సమస్యలను నేరుగా తెలపవచ్చని, సలహాలు, సూచనలు కూడా ఇవ్వొచ్చని ఆమె కోరారు. 99592 26048 ఫోన్ నెంబర్ ద్వారా ప్రజలు మాట్లాడొచ్చని, ఈ అవకాశం సద్వినియోగం చేసుకొనగలరని డిపో మేనేజర్ వి జ్యోత్స్న తెలిపారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- భవన నిర్మాణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు గన్నారపు రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 26న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. పాలకులు మారుతున్నప్పటికీ కార్మికుల జీవితాలలో ఎలాంటి మార్పు రావడం లేదన్నారు. లేబర్ అధికారుల కన్ను సన్నాలలో లేబర్ ఆఫీసులలో కొనసాగుతున్న దళారుల రాజ్యాన్ని అరికట్టాలని రమేష్ డిమాండ్ చేశారు.



మెరుగైన విద్యుత్ సరఫరాయే లక్ష్యం: ఎస్ఈ

నవతెలంగాణ-నెక్కొండ

విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే లక్షంగా విద్యుత్ శాఖ పని చేస్తుందని విద్యుత్ శాఖ సూపెరింటెండింగ్ ఇంజనీర్(ఎస్ఈ) మధుసూదన్ అన్నారు. నెక్కొండలోని విద్యుత్ సబ్ స్టేషన్‌ను విద్యుశాఖ అధికారితో కలిసి ఆయన పరిశీ లించారు. వరంగల్ సర్కిల్ పరిధిలో 74 కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. వరంగల్ జిల్లా వ్యాప్తంగా మరో మూడు కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కెపాసిటర్ బ్యాంకులతో వోల్టేజ్‌లో హెచ్చు తగ్గులు లేకుండా ఉపయోగపడుతాయన్నారు.ఎస్ఈ వెంట డీఈ శ్రీధర్, ఏఈ చిరంజీవి, లైన్ఇన్‌స్పెక్టర్ భద్రయ్య, జూనియర్ లైన్‌మెన్ సందీప్ పాల్గొన్నారు.

7

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్ భూపాలపల్లి

గురువారం | జులై 25, 2024 | www.navatelangana.com

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ నాయకులను గెలిపించాలి

బీజేపీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి



నవతెలంగాణ-మహదేవ్‌పూర్

రాబోయే స్థానిక ఎన్నికలలో బీజేపీ నాయకులను గెలిపించుకోవాలని బీజేపీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి కార్యకర్తలకు సూచించారు. బుధవారం కాటారం మండల బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశానికి హాజరయ్యారు. ఈసమావేశానికి బీజేపీ మండల అధ్యక్షులు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు చల్లా నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలలో బీజేపీ నాయకులను గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు బండం మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, కాటారం ఇంచార్జి సంపత్, బీజేపీ నాయకులు పాగే రంజిత్, చీర్ల తిరుపతిరెడ్డి, గంట అంకయ్య, చీర్ల బాపురెడ్డి, దుర్గం తిరుపతి, డోలి అర్జయ్య, తోడే వీరారెడ్డి, బండి రమేష్, అజ్మీరా వేణు, రాజేశంరెడ్డి, లాకు నాయక్ తదితరులు ఉన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి: డీఎల్‌పీవో



నవతెలంగాణ-మల్హర్ రావు

రెండున్నర ఏళ్ళు దాటిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని భూపాలపల్లి జిల్లా డీఎల్‌పీవో వీరబుచ్చయ్య కోరారు. బుధవారం మండలంలోని కొండంపేట, ఇప్పలపల్లి, కేశారంపల్లి గ్రామాల్లోని అంగన్ వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని సూపర్ వైజర్ సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి డీఎల్‌పీవో ముఖ్యదితిగా హాజరై మాట్లాడారు. అమ్మమాట.అంగన్ వాడీ బాట, చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రెండున్నర ఏళ్ళు దాటిన చిన్నారులను అంగన్ వాడిల్లో చేర్పించాలని,.అనంతరం ప్రీస్కూల్ విద్య గురించి వివరించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరితా, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా కొండాపురం రోడ్డు..

భారీ వర్షానికి కోతకు గురైన వైనం

రోడ్డుకు మరమ్మత్తులు చేయాలి



నవతెలంగాణ-గణపురం

మండలంలోని కొండాపురంకు వెళ్లే రోడ్డు భారీ వర్షానికి కోతకు గురైంది. దీంతో ఆ రోడ్డు నుండి వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో ప్రమాదవశాత్తు అందులో పడితే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంది. గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షానికి రోడ్డు కోతకు గురైనట్లు గ్రామస్తులు తెలిపారు. మూడు నెలల క్రితం రోడ్డుకు మొరం పోసి గుంతలను పూడ్చారు. వర్షం కారణంగా భారీ వరద వల్ల కోతకు గురై ప్రమాదకరంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొండాపురం రోడ్డుకు మరమ్మతులు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ/భూపాలపల్లి టౌన్:

గత ప్రభుత్వంలో హైదరాబాద్‌లో అనేక సాఫ్ట్ వేర్ కంపెనీలు వివిధ దేశాల నుండి పెట్టుబడులు తీసుకువచ్చి హైదరాబాద్ నగర అభివృద్ధి చేసిన ఘనత మాజీ ఐటి శాఖ మంత్రి కేటీ రామారా తవుదేనని , బీఆర్ఎస్ భూపాలపల్లి పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్ అన్నారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు 48వ జన్మదిన వేడుకలు పట్టణ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కటకం జనార్ధన్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకట్రాణి సిద్దూ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మాడ హరీష్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు పార్టీ శ్రేణులు, కోఆప్షన్ సభ్యులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గణపురం:



మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, బీఆర్ ఎస్ పార్టీ పార్టీ కార్యనిర్వాహక అధ్య క్షులు కల్వకుంట్ల రామారావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ మండల అధ్య క్షుడు మోతే కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, నాయకులు భైరగాని కుమారస్వామి, మహిళా అధ్యక్షురాలు మేకల రజిత, పేరాల దేవేందర్‌రావు, కట్ల శంకరయ్య, ఈడబోయిన సంతోష్, బోట్ల స్వామి, మామిడి రమేష్, రాంనర్సింహారావు, మద్దెల అశోక్, రమణచారి, పుట్ట వెంకన్న, శ్రీకాంత్, వాజిత్, సాయిరాం, గౌతమ్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

'శంకర్' దాదా.. ఇదేమి దందా..!?



మండలంలో కొనసాగుతున్న రేషన్ బియ్యం దందా..

నెలకు 2 లక్షల క్వింటాళ్ల బియ్యం తరలింపు

గణపురం టూ మహారాష్ట్ర

మండలంలోనే భారీగా పట్టుబడుతున్న పీడీఎస్ బియ్యం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలో రేషన్ బియ్యం దందా జోరుగా కొనసాగుతుంది. నెలకు దాదాపు 2 లక్షల క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని గణపురం మీదుగా మహారాష్ట్రకు తరలిస్తున్నారు. దీనికి శంకర్ దాదా అండ ఉండడంతో ఈవ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో రేషన్ దందా జోరుగా సాగుతుంది. గణపురం మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో 11,383 రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రతి నెలా 2 లక్షల 4 వేల 464 క్వింటాళ్ల రేషన్ బియ్యం 19 రేషన్ షాపులకు చేరుకుంటాయి. ఈ బియ్యాన్ని ప్రతినెల 1 తేదీ నుండి 15 తేదీ వరకు బియ్యాన్ని ప్రజలు వేలి ముద్ర వేసి తీసుకువెళ్తారు. 15 రోజులు దాటితే బియ్యాన్ని లబ్ధిదారులకు ఇవ్వరు. సిస్టమ్ కూడా తీసుకోదు. చాలామంది లబ్ధిదారులు ఆపరిధి డీలర్ వద్ద బియ్యం స్టాక్ ఎక్కువగా ఉంటే మరొక రెండు రోజుల పర్మిషన్ ఇస్తారు. బియ్యం వ్యాపారం చేసే బ్యాచ్‌లు వీధి వీధికి తిరిగి 8 రూపాయల నుండి పది రూపాయలకు కిలో చొప్పున కొనుగోలు చేస్తారు. ఆబియ్యాన్ని ఆ వీధిలో ఒక ఏరియాలో డంప్ చేసుకొని, 13 రూపాయల నుండి 18 రూపాయల వరకు శంకర్ దాదాకు ఇక్కడే అమ్ముతారు. ఆబియ్యాన్ని కొనుగోలు చేసిన శంకర్ దాదా ఒక ఏరియాలో డంప్ చేస్తాడు. లారీ లోడు కావడంతోనే గణపురం నుండి మహారాష్ట్రకు తరలిస్తాడు. మరికొందరు శంకర్‌దాదాకు అమ్మకుండా వాళ్లు కూడా డీసీఎం లోడు కావడంతోనే మహారాష్ట్రకు తరలిస్తుంటారు. మహారాష్ట్ర ప్రజలు దొడ్డు బియ్యం తినడంతో ఈబియ్యానికి అక్కడ భలే గిరాకీ ఉంది. 30 నుండి 50 రూపాయల వరకు కిలో చొప్పున అమ్ముతున్నట్లు సమాచారం.

అందరూ రేషన్ బియ్యం అమ్ముకునే వారే..

గణపురం మండలంలో ఉన్న తెల్ల రేషన్ కార్డు దారులు దాదాపు 80 శాతం వరకు రేషన్ బియ్యం అమ్ముకునే వారే ఉన్నారు. చాలామంది ప్రజలు సన్న బియ్యానికి అలవాటుపడ్డ ప్రజలు దొడ్డు బియ్యాన్ని తినడం మానేశారు. ఒక్క నెలలో రేషన్ బియ్యం కొనేవారు రాకుంటే వారికోసం ఎదురు చూసి ఎంత ఇచ్చిన పర్వాలేదు బియ్యం తీసుక వెళ్ళమని చెప్పేవారు ఎక్కువగా ఉన్నారు. గతంలో ఆరు రూపాయలకు కిలో బియ్యం కొనేవారు తర్వాత ఎనిమిది రూపాయల నుండి 10 రూపాయల వరకు కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం..

భారీగా పట్టుబడుతున్న పీడీఎస్ బియ్యం

గణపురం మండలంలో పీడీఎస్ బియ్యం భారీగా పట్టుబడుతున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా వందల క్వింటాళ్ల బియ్యం పట్టుకున్న సంఘటనలు గణపురంలో చోటుచేసుకున్నాయి. ఎప్పుడు పట్టుకున్న చాలా పెద్ద మొత్తంలో బియ్యాన్ని పట్టుకుంటున్నారు. రెండు రోజుల క్రితం 300 వందల క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నారంటే గణపురం మండలంలో బియ్యం దందా ఎలా కొనసాగుతుందో అర్థమవుతుంది.

అధికారుల పర్యవేక్షణ కరువు..

రేషన్ బియ్యం దందాలో అధికారుల పర్యవేక్షణ కరువైంది. డీలర్ నుండి రేషన్ బియ్యం ఇంటికి వెళ్ళగానే ఆ బియ్యాన్ని కొనుగోలు చేసిన వారు సంబంధిత శాఖ అధికారులతో సంబంధాలు కొనసాగించుకొని ఈ దందాను కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. దీంతో అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో ఈదందా జోరుగా కొనసాగుతుంది..

అసలు ఎవరు.. ఈ 'శంకర్' దాదా..?

గణపురం మండలం లోని ఒక గ్రామానికి చెందిన శంకర్ దాదా బియ్యం దందాను గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగిస్తున్నాడు. కొందరు అధికారులు, ప్రజా ప్రతినిధులతో సంబంధాలు పెట్టుకొని ఈతతంగాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా గణపురం మండలంలో పెద్ద ఎత్తున బియ్యం దందా కొనసాగిస్తున్నాడు. ప్రతి నెలా బియ్యాన్ని కొనుగోలు చేసి డంపు చేసుకొని గుట్టు చప్పుడు కాకుండా తెల్లవారుజామున లారీలు, డీసీఎంలలో బియ్యాన్ని మహారాష్ట్రకు పంపుతున్నట్లు సమాచారం. అక్కడక్కడ చెక్ పోస్టుల వద్ద మామూళ్లు ఇచ్చి లారీలను మహారాష్ట్రకు తరలిస్తున్నాడు. లారీలు వెళు తున్నాయి అంటే ఒక్కరోజు ముందే సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చి ఈ తతంగాన్ని కొనసాగిస్తున్నట్లు తెలుస్తోంది..

ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు..







నవతెలంగాణ-చిట్యాల:

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను మండల కేంద్రం లో బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి గొర్రె సాగర్ పాల్గొని కేటీఆర్‌కు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు నవీన్, మండల ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ రాజేందర్, మడికొండ రవీందర్, అల్లం రవీందర్, టౌన్ పార్టీ, యూత్ అధ్యక్షులు బుర్ర శ్రీధర్, మాసు రమేష్, పార్టీ జిల్లా, మండల నాయకులు పిట్ట సురేష్, పాంద్రాల వీరాస్వామి, రమణచారి, ఎరుమండ్ల రవి, కోడెల రాయమల్లు, జెట్టి కుమార్, అశోక్ రెడ్డి, మహేందర్, భైరం భద్రయ్య, నోముల నాగరాజు, జంబూల తిరుపతి, శివాజీ, కొడారి రవి, లడ్డు రాజు, పుల్ల సుమన్, కనకం తిరుపతి, మర్రి నరేష్, నందకుమార్, నరేష్, కట్కూరి రాజేందర్, మొలుగురి రాకేష్, దాసరపు సృజన్, ఆరెపల్లి సమ్మయ్య, పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు:

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు మంథని మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గ ఇంచార్జి పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు బుధవారం మండల కేంద్రమైన తాడిచర్లలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు జాగరి హరీష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అన్నమనేని మధుసూధన్ రావు, రాజేశ్వర రావు, కామ బాపు, బూడిద సతీష్, మెనం రాకేశ్, కొరవెన సురేష్, చిగురు శేఖర్, శ్రీధర్, నిఖిల్, సంతోష్‌లు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్:

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు మహాదేవపూర్ మండల కేంద్రంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో మహాదేవ్‌పూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఎండీ. అలీమ్‌ఖాన్, మహిళ అధ్యక్షురాలు ఒడేటి స్వప్న, మహిళ మాజీ అధ్యక్షురాలు అన్నమనేని అరుణ, నాయకులు వెన్నంపల్లి మహేష్, టౌన్ యూత్ అధ్యక్షుడు రెవెళ్లి రాజశేఖర్, ఎండీ.అక్బర్ ఖాన్, తార చందు, రమేష్, సలీం బేగ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
8
గురువారం జులై 25, 2024 | www.navatelangana.com

'30శాతం నిధులు కేటాయించాలి'

నవతెలంగాణ- కేసముద్రం రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టబోయే రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ ప్రకటనలో కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేస్తూ, ఖాళీగా ఉన్న అధ్యాపక అధ్యాపకేతర పోస్టులను భర్తీ చేయాలని కోరాఉరు. అలాగే జాతీయ నూతన విద్యా విధానం 2020నీ రాష్ట్రంలో ప్రవేశపెట్టబోమని అసెంబ్లీలో తీర్మానం చేయాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు, గురుకుల పాఠశాలలకు సొంత భవనాలను నిర్మించాలన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని గత పది సంవత్సరాలు పాలించిన కెసిఆర్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తి నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం, ప్రజా పాలన అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన మాదిరిగా కాకుండా ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

నవతెలంగాణ-మహబూబాబాద్



కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామ రాజు అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బడ్జెట్ పై విలేకరుల సమావేశంలో శంతన్ రామరాజు మాట్లాడారు. బీజేపీ పార్టీ 'సబ్ కా సాత్.. సబ్ కా వికాస్" పూరా జూటా అని ధ్వజమెత్తారు. దాదాపు అరకోటి కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అరకొర నిధులు కేటాయించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎనిమిది ఎంపీ సీట్లు మీకిస్తే గుండుసున్నా ప్రజల చేతిలో పెట్టడం ఎంత వరకు న్యాయం అని ప్రశ్నించారు. అత్తెసరు మార్కులతో పాసైన మోడీ తన కుర్చీని కాపాడుకునేందుకు తమ దోస్తులున్న రాష్ట్రాలకు ఎక్కువ నిధులిచ్చి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలకు మొండిచెయ్యి చూపడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా అభివర్ణించారు. పునర్విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన నిధులు, రైల్వే కోచ్ ఫ్యాక్టరీలు లేక పోగా బయ్యారం ఉక్కు ఊసే లేక పోవడం విచారకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు బంగారుబాట వేస్తుంటే కేంద్రం నిధులు ఇవ్వకుండా ప్రజల్ని వంచిస్తోందని అన్నారు. అసలు బడ్జెట్లో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం ఏంటని అన్నారు. అసలు తెలంగాణ భారత్ లో భాగం కదా అని సూటిగా ప్రశ్నించారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోత్ రాములు నాయక్, గుంజె హన్మంతు, బోడ వెంకన్న, యాకుబ్, రమేష్, జగన్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పెద్దవంగర

పెద్దవంగర నూతన ఎస్సైగా జి ఉపేందర్ ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఎస్సైని కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పార్టీలకతీతంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సైని కలిసిన వారిలో కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రంగు మురళి గౌడ్, సీనియర్ నాయకులు బానోత్ వెంకన్న నాయక్, ఓరిగంటి సతీష్, సుంకరి అంజయ్య, వీరారెడ్డి, రాము తదితరులు ఉన్నారు.

26 నుంచి ఎస్ఎఫ్ఐ జిల్లా శిక్షణ తరగతులు

జయప్రదం చేయాలి : జిల్లా కన్వీనర్ పట్ల మధు

నవతెలంగాణ-మహబూబాబాద్

కొరివి మండల కేంద్రంలో ఈనెల 26 నుండి జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు కోరారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు మంచి మార్గంలో నడవాలంటే విద్య అనేది చాలా ముఖ్యం అన్నారు. కానీ ప్రస్తుతం ఉన్న విద్యార్థులు చెడు మార్గాల వైపు పయనిస్తున్నారని అన్నారు. దానితోపాటు విద్యార్థులు మూఢనమ్మకాలవైపు మరలకుండా శాస్త్రీయంగా ఆలోచించాలన్నారు. ఇందుకు ఈ శిక్షణ తరగతులు చాలా అవసరం అన్నారు. హైదరాబాద్ నుండి ప్రొఫెసర్లు హాజరవుతున్నారని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆయనవెంట జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యుడు కందసరి జ్యోతి బసు, నాయకులు గుండ్ల రాకేష్, మహేష్ , నరేష్ వినయ్ ఉన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పంతం సురేందర్

నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పంతం సురేందర్ అన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా పంతం సురేందర్ ని తొర్రూరు లోని విశ్రాంతి భవనంలో బుధవారం స్థానిక జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయిన అక్రిడేషన్ కార్డ్స్, హెల్త్ కార్డ్ లు,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, వారి పిల్లలకు ఉచిత విద్య ఈ పథకాల పైన ప్రభుత్వంతో చర్చించి వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ వర్కింగ్ జర్నలిస్టులు పస్తం సాంబ,గాదె కష్ణ, బషీర్ బషీర్, దిలీప్, ఉమేష్, మనోర స్వామి,ఎన్. శ్రీనివాస్, శివ,డి.యాకయ్య, నవీన్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-గార్ల



ఎలాంటి షరతులు లేకుండా సన్న,చిన్న కారు రైతులకు రుణాలు మాఫీ లు చేసి, రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల గిరి ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటికే వర్షాలు సకాలంలో కురవక పోవడం కారణంగా రైతాంగం దిక్కుతోచని స్థితిలో ఎటువంటి పంటలు వేయాలో అర్థం కాని అయోమయ స్థితిలో ఉన్నారని అన్నారు. కొంతమంది రైతులు వేసిన పత్తి పంట మొలకెత్తక మరల రెండవసారి పత్తి విత్తనములు కొని వేయడం జరిగిందని దిని వలన రైతులకు ఖర్చు పెరిగి పోవటం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

వార్డు ఆఫీసర్ యాకయ్యకు ఘన నివాళి



మున్సిపల్ కార్యాలయంలో సంతాపం తెలిపిన సిబ్బంది

నవతెలంగాణ- మరిపెడ

ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మతి చెందిన జట్టంగి యాకయ్య మృతికి పురపాలక సంఘం మరిపెడ కార్యాలయం సిబ్బంది బుధవారం మున్సిపల్ కమిషనర్ కుమార స్వామి ఆదేశాల మేరకు యాకయ్యకు సంతాపం ప్రకటించి ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ల సంఘం అధ్య క్షులు గుర్రాల రాములు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మేనేజర్ సంపత్ మాట్లాడుతూ ప్రమాదవశాత్తు జరిగిన ఈ సంఘటనతో మున్సిపల్ ఉద్యోగాలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. రోజు కలిసి డ్యూటీ చేసిన ఏకయ్య మన మధ్యలో లేకపోవడం బాధాకరమన్నారు. యాకయ్య భార్య కు బాగా గాయాలు కాగా ఆమె ఇప్పు డిప్పుడే కోలుకుంటుందని తెలిపారు. కుటుంబానికి మున్సిపల్ కార్యాలయం తరపున అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం ఆర్ ఐ లు రాధిక, ఏకలవ్య,హెల్త్ ఇన్‌స్పెక్టర్ వీరన్న, వార్డ్ ఆఫీసర్లు మంగీలాల్, హైమద్ అన్సారి, ఎస్ కే యాకూబ్ పాషా, జానయ్య,ఏకలవ్య, పి శ్రీనివాసరావు, అనిల్, ప్రభాకర్, రవి, శ్రీకాంత్, జోత్స్న, కంప్యూటర్ ఆపరేటర్లు అశోక్ రెడ్డి, మణికష్ణ, బిల్లు కలెక్టర్లు కేలోతు శ్రీనివాస్, బి గణేష్, మట్టే నాగరాజ్, సిబ్బంది దివ్య, నాగయ్య తదితరులు ఉన్నారు.

26న మహబూబాబాద్‌లో జాబ్ మేళా

జిల్లా ఉపాధి కల్పన అధికారి టి రజిత

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ లో ఈనెల 26న శుక్రవారం కలెక్టరేట్‌లోని జిల్లా ఉపాధి కల్పన అధికారి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి రజిత ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్ఆర్, మేనేజర్ భారత్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ లిమిటెడ్, సంస్థలో లోన్ ఆఫీసర్‌గా పనిచేసేందుకు జిల్లా పరిధి యువత ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు. ఇంటర్, డిగ్రీ ఆపై విద్యార్హత ఉన్నవారు(బైక్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి), 18 -28 ఏండ్లలోపు ఉన్నవారు అర్హులన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జీతం రూ.14,57 ఉంటుందని, అర్హులు జాబ్ మేళాలో బయోడేటాతో సహా హాజరు కావాలని కోరారు. పూర్తి వివరాలకు కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ అక్బర్ 8121021645లో సంప్రదించాలని సూచించారు.

దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సురేష్



నవతెలంగాణ-పెద్దవంగర

దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కషి చేస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివ్యాంగుల హక్కుల పోరాట సమితి మండల నూతన కమిటీని, వికలాంగుల నియోజకవర్గ అధ్యక్షురాలు శివరాత్రి సుగుణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పరంగా దివ్యాంగులకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల సమస్యల పరిష్కా రానికి చొరవ చూపుతామని చెప్పారు. మండల అధ్యక్షు డిగా ముస్కు శోభన్, ఉపాధ్యక్షుడిగా ఈదురు సత్యనా రాయణ, ప్రధాన కార్యదర్శిగా జంపాల పరమేష్, కోశాధి కారిగా ఆలకుంట్ల రేణుక, సలహా కార్యదర్శిగా గుట్ల రామి రెడ్డి, జిలుకర సైదులు, సోషల్ మీడియా ఇంచార్జి జలగం ప్రభాకర్, సహాయ కార్యదర్శిగా ఉమను ఎన్నుకున్నారు.

జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-తొర్రూరు

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం జనసేన క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం తొర్రూరు మండల పార్టీ అధ్యక్షు లు కొండ్లి ఉమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సభ్యత్వ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ వెల్తూరి నగేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలు తీసుకున్న ప్రతి ఒక్కరికి ఆపదలో ఉన్న వారికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ప్రమాదవశాత్తు ఏదైనా జరిగినప్పుడు ఐదు లక్షల బీమా వర్తిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేసుకొని పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
గురువారం | జులై 25, 2024 | www.navatelangana.com

ఉపాధ్యాయుని ఆత్మగౌరవానికి ప్రతీక పిఆర్టీయూ



నవతెలంగాణ-వేలేరు

పంచాయతీరాజ్ ఉపాధ్యాయుని ఆత్మగౌరవానికి ప్రతీక పిఆర్టీయూ సంఘం అని పిఆర్టీయూ టిఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షు లు మందల తిరుపతిరెడ్డి బుధవారం జెడ్పిహెచెస్ వేలేరులో జరిగిన పిఆర్టీయూ టిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అన్నారు. మండలంలోని పలుప్రభుత్వ పాటశాలల్లో తాజా, మాజీ మండల అద్యక్షులు భానుప్రసాద్ రెడ్డి, రవీందర్ రెడ్డిల అధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగ హన్మకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతిరెడ్డి, సంఘ నాయకులు మాట్లాడుతూ ఉపాద్యాయ సమస్యలు పరిష్కారమ వుతున్నాయంటే పిఆర్టీయూ టిఎస్ కషివల్లనే అని కావున ప్రతిఒక్క ఉపాద్యాయుడు సంఘ సబ్యత్వం తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పిహెచెస్ వేలేరు గ్రేడ్ -2 హెచ్ ఎం జి రాజన్న, రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంటు దండ కోమల్ రెడ్డి, బి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కె ప్రభాకర్ రెడ్డి, డి.మహేందర్‌రెడ్డి, వేలేరు మండల ప్రధాన కార్యదర్శి పి.సమ్మయ్య, మురహరి, అశోక్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, ఎన్.ప్రవీణ్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు









నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో మాజీ ఐటి పురపాలక శాఖ మాజీ మంత్రి కె తారక రామారావు జన్మదిన శుభాకాంక్షలు పురస్కరించుకొని, బస్టాండ్ కూడలి వద్ద కేక్‌కట్ చేసి స్వీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిట్టల మహేందర్ మాట్లాడుతూ ప్రజల క్షేమం కోసం అనుక్షణం పనిచేస్తూ తెలంగాణ ఉద్యమంలో కీలఖ పాత్ర పోషించి నిస్వార్థంగా. పనిచేసిన కేటీఆర్ ఐటీ పురపాలక శాఖలను సమర్థవంతంగా నిర్వహించి తెలంగాణను అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడు అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్‌గౌడ్, వైస్ చైర్మన్ శేషగిరి, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, రైల్వేబోర్డు సభ్యులు యేల్తూరిస్వామి, ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షులు కడారి రాజు, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోల్లే మహేందర్, బిఆర్ఎస్వి నియోజకవర్గం ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్, జాగతి మండల అధ్యక్షులు గోడిశాల విక్రం గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతూరి శంకర్ , మైనారిటీ సెల్ అధ్యక్షులు మదార్, వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్ సీనియర్ నాయకులు గుండా ప్రతాప్‌రెడ్డి, మదన్మోహన్రావు, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు 48వ జన్మదిన వేడుకలను మండల శాఖ ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కేటీఆర్‌హయాంలో ఐటీ రంగం అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, పరకాల ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, మాజీ వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్లు అరికిళ్ళ ప్రసాద్, పోతు సుమలత రమణారెడ్డి, మాజీ ఎంపిటిసి లు మేకల శ్రీనివాస్, గొట్టిముక్కల స్వాతి విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు మోహన్, కరణ్ బాబు, రాజేందర్, రాజమహమ్మద్, ప్రవీణ్, సంతోష్, శ్యాంసుందర్ రెడ్డి, శివ, మహేందర్, వెంకన్న పాల్గొన్నారు.

మొక్కలు నాటిన సిరికొండ యువసేన...

మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఆదేశాల మేరకు మండలంలోని నేరేడుపల్లి గ్రామంలో సిరికొండ యువసేన జిల్లా నాయకులు బేరుగు రాకేష్, నాయకులు ఎండి హరీష్, సందీప్, లడ్డు మొక్కలను నాటారు. మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొడిశెట్టి గణేష్, చల్ల శ్రీనివాసరెడ్డి, పసుల ప్రవీణ్, రాజమహమ్మద్, పెద్దిరెడ్డి కష్ణారెడ్డి, వెంకట్ పాల్గొన్నారు.

ఎన్జీవోస్ కాలనీ : బి ఆర్ ఎస్ అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం బిఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర మాజీ ఐటి శాఖ మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు వేడుకలను కాజీపేట చౌరస్తాలో కేటీఆర్ చిత్రపటం ఏర్పాటు చేసి కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఫాతిమా నగర్ లోని హౌజ్‌అఫ్‌జాయ్ మానసిక వికలాంగుల ఆశ్రమంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా హాజరైన 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు 48వ పుట్టినరోజు వేడుకలను బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వాడవాడల ఘనంగా నిర్వహించారన్నారు. రానున్న రోజుల్లో నాయకుడు కేటీఆర్ రాజకీయాలలో ఎంతో ఎత్తుకు ఎదుగుతారు అన్నారు.

కేటీఆర్ కి నాయకుడిగా భారతదేశంతో పాటు ప్రపంచ దేశాలలో ఎంతో మంచి పేరు ఉన్నదని ఇలాంటి నాయకుడు పార్టీకి తెలంగాణ రాష్ట్రానికి ఉండడం ఎంతో గౌరవం అని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో ఎండి అఫ్జల్, 47వ డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు, 63వ డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్, సుంచు అశోక్, ఎండి సోనీ,ఎండి హుస్సేన్, ఎస్ డి సర్వర్, బరిగెల వినయ్, కొండ్ర శంకర్, ఎండి మహమూద్, తండమల్ల వేణు, మర్యాలా కష్ణ, దొంగల వేణు ,ఎండి మతిన్ ,పప్పుల గోవర్ధన్ ,ఇమ్మడి రవి, సిరిపాక కుమార్, కాలేశ్వరం శ్రీకాంత్, దువ్వ నరేష్, గబ్బేట కరుణ్, బండి చందర్, పడిదల శేఖర్, శంగారపు బిక్షపతి ,కొత్త మల్లేశం, సుంచు రఘురాం, గాజుల విజయ్, మంద రాజ్ కుమార్,పర్లపల్లి రాజేష్, రాబర్ట్, బరాబర్ శ్రీకాంత్ , సంకు రేవంత్,దూపెల్లి శివ ,వరప్రసాద్ 47వ డివిజన్ 62వ డివిజన్ 63వ డివిజన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : మండలంలోని బైరాన్ పల్లిలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు బైరి మధుకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన వేడుకల్లో పార్టీ మండల అధ్యక్షుడు బండి రజనికుమార్ కేక్ కట్ చేసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుందూరు సాంబరెడ్డి, మాజీ ఎంపిటిసి జట్టి మంజుల కుమారస్వామి, వైస్ చైర్మన్ జయశంకర్, సీనియర్ నాయకులు గూగుల్ శ్రీనివాసరెడ్డి, కళ్ళబోయిన శివశంకర్, యాకూబ్ అలీ, రవీందర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ కళ్ళబోయిన రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి



నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశ పెట్టబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి అధిక 30 శాతం నిధులు కేటాయించాలని బీఎస్ఎఫ్ కేయూ ఇంచార్జి, హన్మకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్ డిమాండ్ చేశారు. బుధవారం హన్మకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి 3 జిల్లాలు అయిన వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్‌లకు ఏకైక యూనివర్సిటీ అయిన కాకతీయ యూనివర్సిటీకి రూ.500 కోట్లు కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని, అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలని, యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న టీచింగ్,నాన్ టీచింగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంజయ్, రాహుల్, శ్రీకాంత్, భరత్, అశోక్, ప్రవీణ్, అఖిల్ దీప్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి ఎంపీఓగా కర్ణాకర్ రెడ్డి



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల పంచాయతీ అధికారిగా కర్ణాకర్ రెడ్డి బుధవారం పూర్తి బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఎంపీఓగా పనిచేస్తున్న రవిబాబును బదిలీ చేయగా ఆయన స్థానంలో డిప్యూటేషన్ పై వెళ్లిన కర్ణకర్ రెడ్డిని తిరిగి హసన్ పర్తి ఎంపీఓగా పూర్తి బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

ఈ సందర్భంగా ఆయనను పలువురు పలువురు సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీఓను కలిసిన వారిలో మడిపల్లి, అనంతసాగరం, జయగిరి, గంటూరుపల్లి, సీతంపేట, బైరాన్ పల్లి, సూదన్ పల్లి, సిద్దాపూర్ సర్పంచ్ లు చిర్ర సుమలతవిజయ్ కుమార్, బండ అమిత జీవన రెడ్డి, బొల్లవేని రాణిరాజు, పెద్ది తిరుపతమ్మమల్లారెడ్డి, జనగాం శరత్ కుమార్, కుందూరు సాంబరెడ్డి, పెసర్ శ్రీనివాస్ రెడ్డి, జనగాం ధనలక్ష్మి కిరణ్, తదితరులున్నారు.

'జవహర్ నవోదయ' ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతి ఎంపిక పరీక్షకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ తెలిపారు. 6వ తరగతికి దరఖాస్తులను ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మామునూర్ జవహార్ నవోదయ విద్యాలయ-506166 చిరునామాకు అందేలా ఆన్ లైన్ ద్వారా పంపించాలన్నారు. విద్యార్థులు 2013 మే 1 నుండి 2015 జూలై 31 మధ్య జన్మించి ఉండాలన్నారు. దరఖాస్తులను నేటి నుండి 2024 సెప్టెంబర్ 16 వరకు స్వీకరిస్తారన్నారు. 2025 జనవరి 18న అర్హత పరీక్ష ఉంటుందని, సిబిఎస్సి మాధ్యమంలో ఎన్‌సిఇఆర్‌టి సిలబస్ ఇంగ్లీష్, హిందీ లో 6వ తరగతి నుండి ఇంటర్ తరగతి వరకు బోధన ఉంటుందన్నారు. 5వ తరగతి చదివిన గ్రామీణ విద్యార్థులకు 75%, 25% పట్టణ విద్యార్థులకు రిజర్వేషన్లు వర్తిస్తాయన్నారు. 6వ తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష కొరకుఆన్‌లైన్ దరఖాస్తును సమర్పించడానికి చివరి తేదీ 16.09.2024 గా పేర్కొన్నారు. ఇతర వివరాలు www.jnvwarangal.gov.in వెబ్‌సైట్ ద్వారాగాని, ఈ క్రింది ఆన్‌లైన్ లింక్‌లు www.navodava.gov.inద్వారా దరఖాస్తు చే సుకోవచ్చునని, వివరాలకు 0870-2556373 ద్వారా సంప్రదించవచ్చునన్నారు.